ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

★★★ Telephone : 4343

122404

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	మెయిల్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

వజ్రంతో థర్మామీటర్

మాస్కో, ఆగస్టు 25— వజ్రంతో థర్మామీటరును ఇక్కడి శాస్త్రజ్ఞులు తయారుచేస్తున్నారు. అంటే థర్మామీటరులో వజ్రపు పొడి వుపయోగిస్తారు. ఈ థర్మామీటరు ఎంత కాలమైనా పని చేస్తుంది. కాలం దానిలో ఎలాంటి మార్పును తీసుకు రాదు. ఈ థర్మామీటరు భూగర్భ శాస్త్రజ్ఞులకు, ఇంజనీర్లకు ఎంతో వుపయోగకరమట.

సంపుటి 8 :: సంచిక 54 | విజయవాడ, ఆగస్టు 26, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

ఆగస్టు ఒకటవతేదీ నుంచి రొక్కం రూపంలో కరవుభత్యం

కొంతగాని, మొత్తంగాని చెల్లించడానికి ఆర్థిక మంత్రి సమ్మతించినట్టు వార్త

అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధివర్గాలు మొన్న ఢిల్లీలో వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌ను కలుసుకున్నాయి. శ్రీ దినేశ్‌సింగ్ (ఎడమనుంచి మూడవవారు) యుగోస్లావ్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సిల్లాక్‌తోను (ఎడమ నుంచి నాల్గవవారు), అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ హెల్మీతోను (ఎడమ నుంచి రెండవవారు) సంభాషిస్తున్నట్టి చిత్రం

మిగిలిన ఫిబ్రవరి నుంచి జూలై వరకు బకాయిని వచ్చే మార్చిలోగా ఇవ్వడం సాధ్యం కాదట

న్యూఢిల్లీ, ఆగస్టు 25 — కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఈ సంవత్సరం ఆగస్టు ప్రారంభం నుంచి కరవుభత్యాన్ని పాక్షికంగాగాని, లేక మొత్తంగాగాని డబ్బురూపంలో చెల్లించే విషయాన్ని పరిశీలించడానికి ప్రప్రథమంగా ఉపప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ సంసిద్ధంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అయ్యేంతవరకు ఫిబ్రవరి ప్రారంభం నుంచి జూలై 31 వరకు గల కరవుభత్యం బకాయిలను తాను చెల్లించ జాలనని ఆయనస్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

ఆగస్టు ప్రారంభం నుంచి చెల్లించే కొత్త జీతపు వ్యయానికి సంబంధించిన 185 పాయింట్ల మీద కాక 195 పాయింట్లను వ్యక్తిగత కేటాయింపు అందనా వేయబడుతుందు కూడా ఆయన చెప్పారు.

అదనపు వర్తమానం ఫిబ్రవరి నుంచి 185 పాయింట్ల మీద జూన్ నుంచి 195 పాయింట్లమీద ఇవ్వడం జరుగుతుందని తెలుస్తున్నది.

1966 మార్చినాటికి ధరల స్థిరీకరణను సాధించడంలో తాను విఫలుడైన ఎత్తిలో బకాయిలను మొత్తం రొక్కం రూపంలో చెల్లించడానికి తాను సిద్ధపడిగలనని ఆయన అన్నారు. కాని ధరల స్థిరీకరణ ప్రయత్నంలో తాను కృతకృత్యుడు కాలేకపోయినందుకు ఉద్యోగుల ప్రతినిధులకు తెలియజేశారు.

ఉద్యోగుల ప్రతినిధి ఈ ప్రతిపాదనను అంగీకరించలేదని తెలుస్తున్నది. ఆగస్టు ప్రారంభ నుంచేకాకుండా మొత్తం బకాయిలు ఇప్పుడే రొక్కంరూపంలో చెల్లించాలని ఉద్యోగుల ప్రతినిధులు పట్టుపడుతున్నారు.

బకాయిమొత్తం రొక్కరూపంలో చెల్లించే అర్థికవ్యవస్థమీద అది కలుగజేయగల ద్రవ్యోల్బణ ప్రభావాన్ని పరిస్కరించడానికి కొని దేశాయ్ అడుగుకు తమ వ్యతిరేకతను పునరుద్ఘాటించారు.

ఈ పద్ధతిలో తాను చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించి అడిగిన ఎత్తుకు సమాధానంగా ఉపప్రధాన మంత్రితో తాను జరిపిన చర్చల సారాంశాన్ని కేంద్ర సంయుక్త కార్యాచరణ సమితికి వివేదించగలమని ఫెడరేషన్ యూనియన్ నాయకులు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ శ్రీ ప్రియాంకకు చెప్పారు. తాము బకాయిలు తరువాత చెల్లించడాన్ని ప్రతిపాదించగలమని అయితే కరవుభత్యం చెయవలసింది కొన్నిలేనని వారు అన్నారు.

28 వ తేదీన ప్రభుత్వంతో తాము మరొక సారి చర్చలు జరుపగలమని ఆయన అన్నారు. నేటి చర్చలు ఇదివరకటి చర్చలకంటె ఉపయోగకరంగా వున్నట్టు ఉద్యోగుల ప్రతినిధి అన్నారు. గత సమావేశం ఆగస్టు 1 న శ్రీ మురార్జీ దేశాయ్ బకాయిలను రొక్కరూపంలో చెల్లించడానికి సిద్ధపడ్డారని ఆయన అన్నారు.

ధరల స్థిరీకరణకు, ద్రవ్యోల్బణ నిరోధానికి ఉద్యోగుల ప్రతినిధులు 15 సూత్రాల కార్యక్రమాన్ని ఆర్థిక మంత్రికి సూచించారు.

సంప్రతింపులలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు బెనర్జీ, గుప్త, పీటర్ ఆలారిస్ది ఉన్నారు.

ప్రారంభంలో ఉద్యోగుల ప్రతినిధులు మూడు విషయాలకు సంబంధించి ఆర్థిక మంత్రి నుంచి స్పష్టమైన సమాధానాలు కోరారు.

1966 మార్చి 31 తరువాత జీవనవ్యయం ఎట్టిక సరిగ్గ జీవనవ్యయం తర్వపీయాలంగా ఉండడం అనేది ఒకటి.

తాను ఈ సూచనకు సుముఖంగా లేనట్టు శ్రీ మురార్జీ చెప్పారు. ఈ విషయాన్ని మధ్యవర్తి వట్టిస్కారాన్కి వివేదించాలనే రెండవ సూచనకు శ్రీ మురార్జీ తోసిపుచ్చారు. సంతివర్గం మధ్యవర్తి వట్టిస్కారానికి అనుకూలంగా వుండేవిధంగా తాను వ్యతిరేకించలేనిమాత్రం ఆయనచెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రతినిధులతో జరిపిన సంయుక్త సలహా సమావేశానికి వివేదించాలనే మూడవ సూచనను కూడా ఆర్థిక మంత్రి తిరస్కరించారు.

ఫ్రెంచి పోలీస్ త్యాగిన దుర్ఘటన

బొంబాయి, ఆగస్టు 25 — ఫ్రెంచి పోలీస్ తాగిన దుర్ఘటనలో శేరు మరొక వ్యక్తి మరణించాడు. వీరిని కలుపుకొని ఈ సంఘటనలో మరణించినవారి సంఖ్య ఎనిమిదుకు పెరిగింది. మరొక ముగ్గురు అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని ప్రతిపక్షాల నాయకుల సూచనలు

-మైసూరు ప్రభుత్వం నిర్ణయంపట్ల హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 25—

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలని రాష్ట్ర శాసనసభలోని పలువురు ప్రతిపక్షనాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలన్న మైసూరు ప్రభుత్వం నిర్ణయంపట్ల ప్రతిపక్ష నాయకులు తమ హర్షాన్ని ప్రకటించారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలన్న విజ్ఞప్తి రాష్ట్రానికి వచ్చినందుకు మైసూర్ కాంగ్రెసును స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గొతు లక్ష్మన్న అభినందించారు. మైసూరులో 20 ఏళ్ళ నుంచి మద్యనిషేధం అమలులో వున్నదని ఆయన చెప్పారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని మైసూరు ప్రభుత్వం నిర్ణయం గైకొన్నందుకు మైసూరు ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఒకరు ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మద్యనిషేధాన్ని రద్దుచేయాలంటే ఇప్పటికైనా శ్రీ బ్రహ్మానందరెడ్డి వెనుకంజ వేయరని తాను ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసేతర సభ్యులు శ్రీ దేవేంద్రపురి గోస్వామి, శ్రీ కె. వెంకటేశం, శ్రీ ఎం. సాంబమూర్తిలు కూడా మైసూరు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీమతి కె. రుక్మిణీబాయి అన్నారు మద్యనిషేధాన్ని ఎంతత్వరగా రద్దుచేస్తే రాష్ట్రానికి అంత మంచిదని. ఎందుకంటే రాష్ట్రం ఆర్థికమైన చిక్కులను ఎదుర్కొంటున్న తరుణంలో ఎక్సైజ్ ఆదాయం పెరగగలదని ఆమె చెప్పారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని ధైర్యంగా నిర్ణయం గైకొన్నందుకు మైసూరు ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఒకరు ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మద్యనిషేధాన్ని రద్దుచేయాలంటే ఇప్పటికైనా శ్రీ బ్రహ్మానందరెడ్డి వెనుకంజ వేయరని తాను ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసేతర సభ్యులు శ్రీ దేవేంద్రపురి గోస్వామి, శ్రీ కె. వెంకటేశం, శ్రీ ఎం. సాంబమూర్తిలు కూడా మైసూరు ప్రభుత్వాన్ని అభినందించారు.

25 వ తేదీన భారతదేశం జనాభా

న్యూఢిల్లీ, ఆగస్టు 25— భారతదేశ జనాభా నేడు 51 32.46 357. ఇది నిన్నటి కన్నా 24,629 అధికం.

పరిశ్రమల స్థాపనలో విదేశీ సహకారం

కొత్త విధానంపై త్వరలో ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 25 — పరిశ్రమల స్థాపనలో విదేశీ సహకారంపై భారత ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందిస్తున్నదని, ఇదిత్వరలో ప్రకటించబడుతుందని పారిశ్రామిక అభివృద్ధి కిడపెని లావ్యవహారాల కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఇక్కడ తెలిపారు.

అస్సాం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి విషయాలను చర్చించడానికి ఏర్పరచినసభలో ప్రసంగిస్తూ శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అభివృద్ధి స్థానిక సాంకేతిక పుణ్యాలను వినియోగించుకొనాలని అంతగా అవకరం లేకపోయినా విదేశీ సాంకేతికజ్ఞానం అభ్యర్థించే దోరణులను స్వస్తి చెప్పాలని కోరారు.

ఈ సభకు 150 మంది పరిశ్రమల ప్రతినిధులు, పదిహేను రాష్ట్ర ప్రభుత్వాల హోం కార్యదర్శులు, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. దారిహా కొంత సభకు ప్రారంభోత్సవం చేశారు. అస్సాం పరిశ్రమల మంత్రి శ్రీ మిత దేవశర్మ అధ్యక్షత వహించారు.

అస్సాం రాష్ట్రంలో వనరులకు కొదువ లేకపోయినా పారిశ్రామికంగా చాలా వెనుకబడి వున్నదని. ఈ రంగంలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తగిన సహాయం చేయగలదని కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రకటించారు.

అస్సాం రాష్ట్రంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఎటి పరిశ్రమలు లేవు. కడచిన మూడు పంచవర్ష ప్రణాళికలలో అస్సాం రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో కొంత కృషి జరిగినా సాధించినది చాలా కొద్ది. ఇకనైనా అది వేగవంతమవుతూ వున్నదని అయన అన్నారు.

పరిశ్రమల స్థాపనకై ప్రభుత్వం ఇచ్చిన లైసెన్సులను కొంద వినియోగించుకొనలేదని మరికొందరు ముందే సంకలను తెప్పించుకొని నిర్వాహం అవలంబించిన సంఘటనలు కూడ ఉన్నాయని కేంద్రమంత్రి సూచించారు.

అస్సాం రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు కష్టమైనవి. ఇతర ప్రదేశాలలోగల ఇబ్బందులను ఎదుర్కొని పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కలగచేయగలదని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తెలిపారు.

లఘుపరిశ్రమలను అస్సాం రాష్ట్రంలో ఏర్పరచి, వాటిని పెద్దపరిశ్రమలుగా ఏర్పరచి తద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని తాను సలహా ఇస్తాను.

రాంచీలో పగలు కర్ఫ్యూ ఉపసంహరణ

పాట్నా, ఆగస్టు 25 — రాంచీలో 22 న జరిగిన ఆందోళన పురస్కరించుకొని విధించబడిన కర్ఫ్యూ నేటి ఉదయం అయిదుగంటలకు ఉపసంహరించబడింది. మళ్ళీ రాత్రి కొయ్యిది గంటలకు తంగి విధించబడుతుందని ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ సమాచారం ప్రకారం గతరాత్రి రాంచీలో ఎటి సంఘటనలు లేకుండా ప్రశాంతంగా వున్నట్టు తెలుస్తున్నది.

పోలీసులు, సైనికులు బజారులలో కాపలా కాస్తూనే వున్నారు.

బెంగాల్ హర్తాళ్ పరిసమాప్తి

కలకత్తా, ఆగస్టు 25 — ఎడమ బెంగాల్ అధికార పక్షమైన ఐక్య సంఘటన పార్టీలు 'ఇంట్రా ఇండో' కు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని గత 24 గంటలపాటు జరిగిన హర్తాళ్ నేటి తెల్లవారు జామున అయిదు గంటలకు పరిసమాప్తమైంది.

నేడు తెల్లవారగానే కలకత్తాలో రోజువారీ కార్యకలాపాలు ఎప్పటివలె సాగిపోతున్నాయి. ట్రాములు, బస్సులు తమ తమ డిపోలనుంచి బయలుదేరి రాకపోకలు ప్రారంభించాయి.

వర్తకులు తమ దుకాణాలను తెరచారు. మార్కెట్లు మామూలుగా తమ కార్యక్రమాలు సాగిస్తున్నాయి. ఈ 24 గంటలపాటు జరిగిన హర్తాళ్ ప్రశాంతంగా జరిగినట్టు తెలుస్తున్నది. ఎక్కడా ఎట్టి సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు.

హౌరా, సీల్దా స్టేషన్లనుంచి రైళ్లు ఎట్టి అడ్డంకులు లేకుండా బయలుదేరాయి. తూర్పు అగ్నేయ రైల్వేకు చెందిన రైళ్ళన్నీ తమ గమనాన్ని కొనసాగించాయి. పన్నెండవనలో విలిసిపేయబడిన సదూర ప్రాంతాలకు పోయే రైళ్ళుకూడా తమ ప్రయాణాన్ని విరామంలేకుండా సాగించాయి.

సంగల్ ఫ్యాక్టరీలో సత్రజని ఎరువుల ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 25— సంగల్‌లోని ఎరువుల కర్మాగారంలో తయారుచేసిన కొత్త రకం సత్రజని ఎరువును నేడు విడుదల చేశారు.

సంగల్‌లోని భారత ఎరువుల కార్పొరేషన్ కార్మాగారం నుంచి ఈ కొత్తరకం సత్రజని సారాయికి ఎరువును వేడుకుక్కలో అయిదు విడుదల చేశారు. ఇంతకు పూర్వమే లాంచనంగా పంజాబ్ వ్యవసాయ మంత్రి శ్రీ రంజిత్‌సింగ్ ధిల్లో ఈ ఎరువు ఉత్పత్తికి ప్రారంభోత్సవం చేశారు.

భారతదేశంలో 25 కాక సత్రజని కలిగిన రసాయనిక ఎరువును ఉత్పత్తి చేయడం ఇదే ప్రథమం.

ట్రంక్ డయలింగ్ సౌకర్యం విస్తరణ

1968 డిసెంబర్‌లోగా టెలిఫోన్ సర్వీసు ఆధునికీకరణ మొదటిదశ పూర్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 — 1968 డిసెంబర్ చివరకు దాదాపు అయిదు లక్షల మంది టెలిఫోన్ వినియోగదారులు దేశంలోని ఇతర ప్రాంతాలకు సరాసరి టెలిఫోన్ చేసే సదుపాయాన్ని పొందుతారు.

అప్పటికి ట్రంకు టెలిఫోన్లను ఆధునికరణ చేసే ప్రథమదశ పూర్తి అవుతుంది. అప్పుడు ఒక చోటివారు వేరొకచోట గల వారికి ట్రంక్‌కాల్ చేయడానికి సరాసరి డయిల్ చేసే అవకాశం కలుగుతుంది.

ఈ సంవత్సరం డిసెంబరు నాటికి దేశంలోని టెలిఫోన్ చందాదారుల సంఖ్య సరి లక్షలకు దాటవచ్చునని భావిస్తున్నారు.

1968 డిసెంబరు నాటికి మరొక లక్ష మంది చందాదారులు పెరగవచ్చు.

స్థానిక ఎక్స్ఛేంజీలు గల 17 కేంద్రాలను, నాలుగు ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీ కేంద్రాలు- ఢిల్లీ, కాన్పూరు, బొంబాయి, మద్రాసులతో కలుపుతారు.

మరి 17 కేంద్రాలను రెండవ దశలో 1970 నాటికి కలుపుతారు. అప్పటికి కలకత్తా ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీ పూర్తి అవుతుంది.

రెండవ దశ పూర్తి అయ్యేసరికి ఎక్కువ మందికి ఈ ప్రయోజనం కలుగుతుంది.

కేంద్ర కమూనికేషన్లు స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వివరించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం

ఇండియా సంతకం చేయకపోవచ్చునట

పారిస్, ఆగస్టు 25— అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ముసాయిదా ఒప్పందంపై ఇండియా సంతకం చేయకపోవచ్చునని ఇక్కడ భారత రాయబారిగా నియమితులయిన శ్రీ సి. ఎస్. ఝా పేర్కొన్నారు.

శ్రీ సి. ఎస్. ఝా తన నియామక పత్రాలను ప్రెసిడెంట్ డిగాల్‌కు వచ్చేనెల 16 వ తేదీన సమర్పిస్తారు.

అధ్యయనదశలో అణ్వస్త్రాలను తయారు చేయాలని ఇండియా అభిలషించడం లేదని కూడా ఆయన అన్నారు. అయితే స్వీయ రక్షణకు సంబంధించిన హక్కును కాస్త తంగా పోగొట్టుకొనాలని ఇండియా భావించడం లేదని స్పష్టపరచారు.



1967 ఆగస్టు 26 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ షష్ఠి
షష్ఠి: సా॥ 5.22 తరువాత: తె॥ 5.26
నక్షత్రం: సా॥ 1.27 నుంచి 3.23 వరకు

1967 ఆగస్టు 27 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ సప్తమి
సప్తమి: రా॥ 7.08 తరువాత: పూర్తి
నక్షత్రం: రా॥ 6.28 నుంచి 8.10 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అణ్వస్త్రాల సమస్య

అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందం ముసాయిదాను అమెరికా, రష్యాలు కలిసి రూపొందించాయి. దాన్ని జినీవాలో జరుగుతున్న 17 రాష్ట్రాల నిరాయుధీకరణ సభకు సమర్పించాయి.

పెక్కు విషయాలలో అమెరికా, రష్యాల మధ్య విభేదాలున్నాయి. అయినప్పటికి ఈ ముఖ్య విషయంలో అవి ఏకీభావానికి రావడం విశేషమే

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం గురించి జినీవాలో అయిదేళ్ళుగా 17 రాష్ట్రాల మహాసభ జరుగుతున్నది. ఇంతకాలంగా అమెరికా, రష్యాలు ఒక ఒప్పందానికి రాలేకపోయాయి. ఇప్పుడు అట్టి ఒప్పందానికి అవి రాగలిగినవంటే ఈ సమస్యకు అవి ఎంత ప్రాధాన్యమిస్తున్నాయో గ్రహించవచ్చు.

అయితే, ఇక్కడ వాటి స్వప్రయోజనాలు కూడా కొంతవరకు కలిసివచ్చాయి అమెరికా పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలను అందజేయవచ్చుననే భయం రష్యాకు వుంది. దాన్ని నిరోధించాలని రష్యా తాపత్రయం. అదే విధంగా ఇండియా, స్వీడన్ మొదలైన కొన్ని దేశాలకు అణ్వస్త్ర నిర్మాణానికి తగు సాంకేతిక స్తోమత వుంది. వాటిని నిరోధించాలని అమెరికా ఆశయం.

కాని, అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంవలెనే ఇదికూడా పాక్షికమైనదే. అణ్వస్త్రాలను కలిగిన దేశాలు వాటిని ఇతర దేశాలకు అందజేయరాదని, సాంకేతిక విజ్ఞానాన్ని కూడా అందజేయరాదని ఒప్పందం నిషేధిస్తున్నది. అదేవిధంగా అణ్వస్త్రరహిత రాజ్యాలు అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయరాదని కూడా నిషేధిస్తున్నది. ఒప్పందం కుదిరింది ఇంతవరకే. ఈ ఒప్పందం అమలుకు అవసరమైన తనిఖీల విషయమై అమెరికా, రష్యాల మధ్య అంగీకారం కుదరలేదట. అందువల్ల ఒప్పందం ముసాయిదా అసమగ్రంగానే మిగిలిపోయింది.

మరొక విషయంకూడా వుంది. జి ఏ వా మహాసభ నిజానికి 18 రాజ్యాల మహాసభ కావలసివుంది. కాని, దానికి హాజరు కావడానికి ఫ్రాన్సు నిరాకరించిన కారణంగా 17 రాజ్యాలే సమావేశ మవుతున్నాయి. ఆ మహాసభ ఏమి తీర్మానించినప్పటికి ఫ్రాన్సు దానికి కట్టుబడి వుండనవసరంలేదు ఫ్రాన్సు వలెనే మరొక అణ్వస్త్ర రాజ్యమైన చైనా కూడా ఈ మహాసభకు దూరంగా వుంది ఏ ఒప్పందం జరిగినా దాని కూడా బాధించదు. అవి రెండూలేని అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందం దాదాపు విలువ లేనిదిగానే జమకట్టవచ్చు.

పోతే, ఈ ఒప్పందంలో ఇండియావంటి అణ్వస్త్ర రహిత రాజ్యాల ప్రయోజనాలకు భంగకరమైన ముఖ్యాంశం ఒకటివుంది. ఈ ఒప్పందం అణ్వాయుధాలను నిషేధించడంలేదు. వాటి వ్యాప్తిని మాత్రమే నిషేధిస్తున్నది. అంటే ప్రస్తుతపు అణ్వస్త్రరాజ్యాల ఆయుధ సంపత్తికి ఏమీ చలనం వుండదు. అవి శాశ్వతంగా అణ్వస్త్ర రాజ్యాలుగానే వుండిపోతాయి; అణ్వస్త్ర రహిత రాజ్యాలు అణ్వస్త్రాలను నిర్మించే హక్కును శాశ్వతంగా కోల్పోతాయి. చైనావంటి విస్తరణకాంక్ష కలిగిన దేశం, దురాక్రమణ భావ పూరితమైన దేశం అణ్వస్త్ర బలాన్ని అతి వేగంగా పెంచుకుంటున్న సమయంలో దీనివల్ల ఇండియావంటి రాజ్యాలకు అన్యాయం జరగదా?

పోనీ, అణ్వస్త్ర రహిత రాజ్యాలు తమ హక్కును వదలుకుంటున్నందుకు ప్రతిఫలంగా అమెరికా, రష్యాలు సమష్టిగా ఏదైనా హామీ ఇవ్వగలవా? దాని ప్రసక్తి ప్రస్తుతపు ఒప్పందం ముసాయిదాలో లేదు.

అయినప్పుడు ఇండియా ఈ ఒప్పందానికి అంగీకరించడం సాధ్యమా? వాంఛనీయమా? తొందరపడి దానిపై సంతకంచేస్తే శాశ్వతంగా తన చేతులు కట్టివేసుకున్నటుకాదా? అణ్వస్త్రాలను ప్రస్తుతం నిర్మించినా, నిర్మించకపోయినా అందుకు హక్కునుమాత్రం మిగుల్చుకోవడం మంచిది కాదా?

శుష్క శాసనాలు

మన ప్రభుత్వాల అమాయికత్వాన్ని చూసినవ్వాలో, జాలిపడాలో తెలియడంలేదు. తాము ఎడా పెడా చేసివేస్తున్న శాసనాలన్నీ తూచా తప్పకుండా అమలు జరుగుతున్నవనే వాటి భ్రమ.

లేకపోతే, దొంగ నిల్వదారులకు శిక్షను మూడేళ్ళ నుంచి అయిదేళ్ళకు పెంచాలనే మహత్తరాలోచన ఇండియా ప్రభుత్వానికి కలిగివుండదు.

అంటే, దొంగ నిల్వదారులకు శిక్షను నిర్దేశిస్తున్న ప్రస్తుత శాసనం బాగానే అమలు జరుగుతున్నదని, ఎలాచ్చి మూడేళ్ళు మాత్రమే శిక్ష విధిస్తున్నందున దొంగ నిల్వదారులు ఖాతరు చేయకుండా హాయిగా జైళ్ళకు వెళ్ళిపోయి కూర్చుంటున్నారని ప్రభుత్వం భావం. శిక్షను కనుక మరొక రెండేళ్ళు పెంచితే, నిల్వదారులు గడగడ వణకిపోయి బ్లాక్ మార్కెటింగ్ వగైరా అక్రమ చర్యలను విరమించుకుంటారని కూడా దాని భావం.

యథార్థం ఎరిగినవారు ప్రభుత్వపు అమాయకత్వానికి జాలిపడకమానరు. దొంగ నిల్వల నిరోధక శాసనమేకాదు; మరి పెక్కు శాసనాలు సవ్యంగా అమలుజరిగడంలేదు. లంచగొండితనం వృద్ధి కావడానికి మాత్రమే అవి ఉపయోగపడుతున్నాయి.

దొంగ నిల్వలు ఎక్కడెక్కడ దాగివున్నదీ నిగూఢ రహస్యమేమీకాదు. అధికారులకు తెలిసిన విషయమే. వారు శాసనాన్ని కఠినంగా అమలు చేయదలిస్తే దొంగ నిల్వలను, బ్లాక్ మార్కెటింగ్‌ను రూపుమాపడానికి ఎంతో కాలం అవసరంలేదు. నిజంగా అక్రమ వ్యాపారస్థులను శిక్షించదలిస్తే మూడేళ్ళు తక్కువ శిక్షకాదు. మూడేళ్ల శిక్షకు భయపడనివారు అయిదేళ్ళ శిక్షకు భయపడి తమ సంఘ వ్యతిరేక చర్యలను విరమించరు కాకపోతే అయిదేళ్ళ శిక్ష పేరుతో లంచగొండులు మరింతగా గుంజుకోవచ్చు.

శాసనాలను కఠినం చేయడం, కొత్త శాసనాలను చేయడం కాదు కావలసింది; కొల్లలుగా వున్న ప్రస్తుత శాసనాలను కఠినంగా అమలు చేయడమే జరగాలి. దీనికై దేశంలో నైతిక వాతావరణం ముందుగా పరిశుద్ధం కావాలి.

వస్తువుల ధరలు పెరిగిపోయాయిగాని, నీతికి విలువ తగ్గిపోయింది. పైమంచి క్రిందివరకు, ఉన్నతస్థాయి నాయకుల నుంచి అట్టడుగు ఉద్యోగివరకు నీతి నియమాలకు తిలోదకాలిచ్చి వూరేగడం పరిపాటి అయిపోయింది. తిరిగి నీతి నిజాయితీలకు విలువ పెరిగిననాడు తప్ప ఎన్ని శాసనాలు చేసినా ప్రయోజనంలేదు.

"మురార్జీ కాఫీ"

మన ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయిగారికి భారతీయ గృహిణులతో తగాదా పెట్టుకోవడం ఒక సరదా కాదుగదా? ఆయన మొన్న చేసిన ఒక ప్రకటన ఈ అనుమానానికి తావిస్తున్నది

ఒకప్పుడు స్వర్ణనియంత్రణ పేరుతో, ఆఖరికి మంగళసూత్రాలకు కూడా కఠినంగా రమే తప్ప 22 క్యారట్ల బంగారం వాడరాదని ఆయన హుకుం జారీ చేశారు. అనాడాయన ఎందరు గృహిణులకు, గృహస్థులకు ఆగ్రహం కలిగించారో!

ఇప్పుడు ఆయన ఇంకొకమాట దేశం మీదికి వదిలారు. పంచదార నిత్య వినియోగ వస్తువు కాదట. దాని ధర పెరిగినా పరవాలేదట. దాని బదులు బెల్లంతో సరిపెట్టుకోవచ్చునట.

ఈ మాటకు హర్షించే ఇల్లాళ్ళెవరూ వుంటారని మా మటుకు మాకు తోచడంలేదు. తెల్లవారి లేస్తే పిల్లలకు పాలలోకి, పెద్దలకు కాఫీ, టీలలోకి పంచదార కావాలి. కాఫీపొడి నాణ్యం ఎలాగూ తగిపోయింది. పాలసంగతి సరేసరి, అవి ఎప్పుడో నీళ్ళపాలై పోయాయి. ఇక మిగిలింది పంచదార. దానికి కూడా ఎసరు పెడితే మిగిలేది మురార్జీ పాలు, మురార్జీ కాఫీలే.

అయినా, బెల్లం మాత్రం తపకగా వున్నదా? బెల్లం ఉత్పత్తిలో అధికభాగం కాపు సారా పరిశ్రమకే పోతుండగా, అది మాత్రం తేలికగా దొరుకుతున్నదా? ఏమైనా, ఆర్థిక మంత్రి కనీసం ప్రకటనలైనా కాస్త తియ్యని విచేయడం మంచిది.

అయూబ్ ఆత్మకథ వెల్లడించిన రహస్యాలు

మొన్న ఆగస్టు 10వ తేదీన పాకిస్తాన్‌లో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ "ఆత్మకథ" ప్రచురించబడింది రాజకీయవేత్తలు చేసిన పాపాలవలెనంగా ఒక సేనాని ఎలా అధికారంలోకివచ్చింది ఆ ఆత్మకథ వివరిస్తున్నది.

అయన ఇలా వ్రాసుకున్నారు:

"నేను రైలు సెలూన్‌లో కూర్చున్నప్పుడు ఒక శకం అంత మవుతున్నదని నాకు తెలుసు. నేను కరాచీ వెడుతున్నాను. అక్కడ సుదీర్ఘమైన ఒక రాజకీయ శకం అంతం కాబోతున్నది"

తాను అధికారాన్ని స్వీకరించడానికి ముందు జరిగిన కుట్రను అయన సంగ్రహంగా వివరించాడుగాని, పాఠకులకి మాత్రం అది చాలా గందరగోళం కలిగిస్తుంది

ఈ పుస్తకంలో అయూబ్ అనేక విషయాలు వ్రాశాడు ఇండో-పాక్ సంపూర్ణ ముగియడం శ్రీ నెహ్రూకు యిష్టం లేదని అయన పేర్కొన్నాడు షేక్ అబ్దుల్లా ప్రతిపాదించిన ఇండియా-పాకిస్తాన్-కాశ్మీర్ సమస్యకూడా నెహ్రూ ఇష్టపడలేదని అయూబ్ వ్రాశాడు. 1949 లోనే ఆ ప్రతిపాదన లియాకత్ అలీఖాన్ ఇండియాపై దాడిచేయాలని పేగిర పడ్డాడని కాని. అయనను తాను కాంతపరచడానికి కూడా అయూబ్ అంటాడు. అలాగే ఇండియాపై పడకుండా "అక్రమిత కాశ్మీర్" వాయకుడు ముదం అర్సాన్‌ను కూడా అయూబ్ అణచివేశాడట. అయితే, 1958 లో ఇండియాను నలిపి పారవేయగలనని తాను చేసిన శపథాన్ని మాత్రం అయూబ్ దీనిలో బయటపెట్టాడు.

శ్రీ

కాత్యాయన్

"పెంటో" "సియాటో" మొదలైన సైనిక కూటాలు వుద్యోగంలోకి ఆయన సందేహాన్ని వెలిబుచ్చాడు. కాని వాటిలో పాకిస్తాన్ మరి ఎందుకు చేరిందో అయన వివరించలేదు.

అయూబ్ వెలిబుచ్చిన కొన్ని విషయాలు చాలా ప్రమాదకరమైనవి ఒకప్పుడు అయన కుదిటుంగా వున్న తుట్టె ఇండియాపై కారాలు. మిరియాలు నూరినా అయూబ్ మాత్రం ఇండియాతో సంపూర్ణతను కోరడంలేదు భావించేవారం

కాని, అయూబ్ తన పూర్వపు పాక్ నాయకుల కంటే తెలివిగలవాడు. తాను శాంతి కాముకుడుగా కనిపిస్తూనే. పాకిస్తాన్‌ను బలీయంగా చూపించడానికి. ఇండియాయే కయ్యానికి కాలు దువ్వుతున్నట్టు విదూషించడానికి అయన ప్రయత్నిస్తూ వచ్చాడు.

ఇండియావట్ల తన వైఖరిలో కొంచెం మార్పు రావడానికి అయన పాకిస్తాన్ ప్రారంభంలో చేసిన రేడియో ప్రసంగంలో ప్రయత్నించాడు. ఇండియాపై దురాక్రమణ చేయాలని పాకిస్తాన్‌కు లేదని అయన స్వయం చేశాడు. రెండు దేశాలమధ్య సంబంధాలను యథాస్థితికి తీసుకు రావడానికి తాను కృషి చేస్తున్నట్టు అయన చెప్పుకున్నాడు. కాని, ఒకప్రక్క ఇండియాపై యుద్ధసన్నాహాలు చేస్తూ, మరొకవంక ఇలా ఎన్ని శాంతిప్రవచనాలు చేసినా అది హాస్యాస్పదంగానే వుంటుంది. ఒకప్రక్క ఇండియా యుద్ధసన్నాహాలు చేసున్నప్పటికి శాంతి కాముకమైన పాకిస్తాన్ దానితో స్నేహాన్ని కోరుతున్నదని ప్రపంచాన్ని నమ్మించడానికే అయన ఈ ధర్మవన్నాలు వల్లిస్తున్నాడు.

ఇలాంటి శ్రీరంగనీతులు వల్లించడం అయూబుకు కాని, పాకిస్తాన్‌కు కాని కొత్తకాదు దేశ విభజనానంతరం కూడా ఇవన్నీ జిన్నా, లియాకత్ అలీఖాన్‌లు ఇండియాతో శాంతియుతంగా జీవించగోరుతున్నట్టు చెప్పారు. కాని, కొన్ని మాసాలకే వారు కాశ్మీర్ పైకి కొండ తాకులను ఎగదోశారు. పోతే అమెరికాతో సైనిక ఒప్పందం చేసుకునే ముందు పాక్ గవర్నర్ జనరల్ ఇస్కందర్ మిర్జా, అప్పటి ఎఫ్ఎం మహమ్మదాలీ అప్ బోగా శాంతి పతాకాలను ఎగురవేసారు ఇండియా వచ్చారు. 1965లో కాశ్మీర్‌లోకి అక్రమ చొరబాటుదారులను పంపేప్పుడు కూడా పాక్ నాయకులు శాంతి ప్రవచనాలు వల్లిస్తూనే వున్నారు.

పాక్ సైనికబలం పెంపుదల

1965 నాటికంటే చాలా ఎక్కువ ఇండియాపై దాడికి అయూబ్ పన్నాగాలు చేస్తున్నాడనడం నిజం. ప్రపంచంలోని వివిధ దేశాల సైనిక బలాలను అంచనా వేసే ఒక లండన్ సంస్థ పాకిస్తాన్ ఇటీవల తన సైన్యాన్ని బలీయంగా పెంచివేసిందని పేర్కొన్నది. వియాలీకోట రంగంలో పాకిస్తాన్ ఇప్పుడు కాల్వలంటిదాన్ని నిర్మిస్తున్నట్టు స్పష్టమే.

హాజిపీర్‌లోను, కాశ్మీర్‌లోని ఇతర అక్రమిత ప్రాంతాలలోను, పాకిస్తానీ దుండగీళ్లకు, గిరిల్లాలకు నిధులు సహకారం అందజేస్తూ వస్తున్నది. పక్షమంగాను, అక్రమంగాను పాకిస్తాన్ టాంకులను, విమానాలను విపరీతంగా దిగుమతి చేసుకుంటున్నది. కాగా, అయూబ్ ఎన్ని తియ్యటి మాటలు చెప్పినప్పటికీ, ఇవన్నీ ఇండియాకు అందోళన కరం కాదని అయన అనలేదు.

ఈ ప్రయత్నాలన్నీ 'ముందు జాగ్రత్త' కోసమేనని అయూబ్ ఆత్మకథ మనలను నమ్మించ లేకపోతున్నది. ఇండియా చైనా మంచి ఆత్మరక్షణ కోసమే తన ఆయుధ సంపత్తిని పెంపొందించుకుంటున్నదన్న వాదాన్ని అయన తన ఆత్మకథలో అవహేళన చేశాడు.

ముఖ్యవిషయం

అయూబ్ తన గ్రంథంలో ఒక ముఖ్యమైన విషయాన్ని బయటపెట్టాడు. ఏనో-పాకిస్తాన్ ఒప్పందం అవకాశవాద ప్రేరితమని అయన నొక్కివక్కాణించి బయటపెట్టాడు. ప్రపంచయుద్ధంవచ్చినా, ఇండియా, చైనాలమధ్య సయోధ్య కుదిరినా ఈ ఒప్పందం తిప్పుకొనగలదని అయన హెచ్చరించారు. అయితే ఇరవైఏండ్ల అంత లేలికగా జరిగేది కాదు.

లండన్ ఏ సైనిక సంస్థ అందనా ప్రకారం ఇండియా తన సైనిక దళాలను నిదహారుమంది 20 డివిజన్లకు పెంచింది. ఇండియాకు ఇప్పుడు వున్న వాటికంటె ఉత్తమమైన రెండు వందల సైబర్ విమానాలు, బాంబరు విమానాలను అమ్మడానికి రష్యా సంసిద్ధంగా వున్నట్టు కొన్ని వర్గాలవారిద్వారా తెలుస్తున్నది అంటే ఇప్పటికే మనం సంపాదించిన 60 మిగ్ విమానాలు కాక అన్నమాట.

ఇజ్రాయిల్ అరబ్ రాజ్యాలపై మెరపుదాడి జరిపినట్టు పాకిస్తాన్‌కూడా మనపై దాడిచేస్తే తిప్పికొట్టడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అయితే, దౌత్యరంగంలో మనం అంత సమాయత్తులముగా లేము. అయూబ్ తన గ్రంథంలో పేర్కొన్న రెండు ముఖ్యవిషయాలలో కనీసం ఒక దానినుంచి మనం ప్రయోజనం పొందవచ్చు. అదేమంటే, మనం చైనాతో రాయబారాలు ప్రారంభించడం అవసరమే మో! ఈ గ్రంథంలో అయూబ్ మరొక విషయాన్ని గురించి పేర్కొనలేదు అది, ఇండో-పాక్ ఒప్పందం ఇండియా-పాకిస్తాన్-కాశ్మీర్ సమస్య ప్రతిపాదనను నెహ్రూ మృతికి ముందు షేక్ అబ్దుల్లా ప్రతిపాదించాడు, అప్పటి దాన్ని అయూబ్ తిరస్కరించాడు. కాని, 1958 లో అయన ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సమష్టి రక్షణ ఒప్పందం జరగాలని ప్రతిపాదించాడు. అప్పట్లో ఈ ప్రతిపాదనలోని ఉపయోగాలను మనం గమనించలేకపోయాము కాని. ఇప్పుడు దాన్ని గురించి కూడా ఇప్పుడు మనం ఆలోచించవచ్చు. బహుశా సమస్యకాకుండా. అయూబ్ సూచించినట్టు సమష్టి రక్షణ పద్ధతిపై మనం పాకిస్తాన్‌తో ఒరంబు జరిపవచ్చు. ఒడంబడికపై కత్తులు దూసుకొనడం కంటె ఇదే నయం.

పారిశ్రామిక రంగం-రష్యా మార్గం అనుసరణీయమా?

మధ్యప్రాచ్య సంక్షోభం మంచి తీవ్రదశలో వున్న రోజులలో ఎత్తివేయ దేశాలు, రేడియోలు మొదలైనవి అతిత రాజ్యాలు విర్యహించే పాత్రకు, ప్రపంచంగా అమెరికా, సోవియెట్ యూనియన్ దేశాలు విర్యహించే పాత్రకు అమిత ప్రాముఖ్యత విస్తృతం మొదలు పెట్టాయి. అయితే, ఇందులో కొత్త ఏమీ లేదు. ఈ రెండు

శ్రీ

ఎం. మాగ్జిమోవ్

అతీత రాజ్యాలు ఇతర దేశాల వ్యవహారాలను గురించి, ఇతర ప్రజలను గురించి పట్టించుకోవలసిన అవసరం లేదనే ఈ వాదనలను మనం చాలాసార్లు వింటున్నాము.

మధ్య ప్రాచ్యసమస్యను పరిష్కరించడం కోసం అత్యవసరంగా పిలువబడిన విశ్వరాజ్యసమితి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలోను, ఇంకా చోటను, సోవియెట్ ప్రతినిధి ఆలెక్సీ కోసిగిన్ చేసిన ప్రసంగాలలో అలాంటి అభిప్రాయం వట్టి మిథ్య అని పేర్కొనబడింది. ఇటీవల న్రెంచి టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కోసిగిన్ ప్రసంగాన్ని రెండు అతీత రాజ్యాల పక్షకుబడి క్రిందవున్న రెండు భాగాలుగా విభజించడమనేది విశ్వరాజ్యసమితి నిర్వహించే పాత్ర ఏమీ లేకపడమే అవుతుందని, ఆ అభిప్రాయంతో తాము ఏకీభవించడంలేదనిచెప్పారు. నేడు విశ్వరాజ్యసమితిని పటిష్టం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ఎందుచేతనంటే సమితిలో "చిన్నా", "పెద్ద" దేశాలు అన్ని కూడా సమానులుగా వున్నాయి అవన్నీ సమాన ప్రతిపత్తినే కలిగిన సభ్యులుగా వున్నాయి. ఆ ప్రాతిపదికపై అవన్నీ కూడా అన్ని దేశాల ప్రజల శాంతి భద్రతలను కాపాడే నిర్ణయాలు తీసుకోవలసి వుంటాయి.

అయినప్పటికి ఈ "అతీత రాజ్యాలు" అనే భావం సహజంగానే ఆ దేశాల ఆర్థిక, సాంకేతిక, సైనిక శక్తి సామర్థ్యాలపై ఆధారపడి ఏర్పడిన భావమే నేడు మొత్తం ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో 20 శాతం ఒక్క సోవియెట్ యూనియన్‌లోనే జరుగుతోంది. అంతేకాక అ శాతం ఇంకా పెరుగుతోంది కూడా. ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో అమెరికా వాటా 28 శాతం. ఇటీవలి సంవత్సరాలలో అదింకా తగ్గిపోయింది.

రెండు విభిన్న వ్యవస్థలు

ఈ రెండు అతీత రాజ్యాలు రెండు విభిన్నమైన ఆర్థిక సాంఘిక వ్యవస్థలకు ప్రాతినిధ్యం వహిస్తాయనే విషయాన్ని ప్రతివారు గమనించకపోవచ్చు. పెట్టుబడిదారీ అమెరికాలో పారిశ్రామికీకరణ అత్యంత అనుకూలమైన అర్థిక వాతావరణ పరిస్థితులలో జరిగింది. పశుశక్తి మీదనే ఆధార పడవలసి వచ్చింది. పెట్టుబడిదారీ విధానపు జారిస్టు పరిపాలన పలితంగా సంక్రమించిన ఆర్థిక అలసత్వమనే వారసత్వం ఆ కడనపు చిక్కులను తెచ్చిపెట్టింది. అదునికి భవన నిర్మాణ, సాంకేతిక జ్ఞానం లేకపోయినా, ఆ నిర్మాణానికి కావలసిన సామగ్రి లేకపోయినా. అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు కొరత అయినా లెక్కచేయక బ్రహ్మాండమైన పారిశ్రామిక యంత్రాలను నెలకొల్పబడ్డాయి అనాడు పెట్టుబడిదారీ "మహాసముద్రం"లో రష్యా ఒక సోషలిస్టు "దీవి"గా వుండి. అంటే అప్పుడు సోవియెట్ యూనియన్ తనకుని విడులమైనదని పారిశ్రామిక అభివృద్ధి కొనసాగక దేశ రక్షణ శక్తిని మరింత పటిష్ఠపరచుకోవడానికి కూడా వినియోగించవలసి వచ్చింది. ప్రజల సహజంగానే తమ ఖర్చులను, చాలా ముఖ్యమైన అవసరాలను కూడా తగ్గించుకోవలసి వచ్చింది. పారంభంలో పారిశ్రామికోత్పత్తిలో అందుకు అంగీకరించారు.

అంత క్రమపద్ధతిలోనూ, ప్రజలు తమ అవసరాలను తగ్గించుకొనుడాను దేశాన్ని పారిశ్రామికవంతం చేసుకుని వుండవచ్చు పని చెప్పడానికి నేడు కొందరు ప్రయత్నిస్తున్నారు, కాని ఆ "సిద్ధాంతాలు" అన్నీ తప్పు అని మన అనుభవమే తెల్పుతోంది అనాడు దేశాన్ని అంత త్వరితగతిన పారిశ్రామికవంతం చేసివుండకపోతే రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియెట్ ప్రజలు నాజీ దండయాత్రకు తట్టుకోవడమే గాక, నాజీ సైనిక యంత్రాంగాన్ని తుత్తునియలు చేయగల్గారు. చాలా తూర్పు యూరోపియన్ దేశాల ప్రజలను బానిసత్వం నుంచి విముక్తులను చేయగల్గారు. తమకు సోవియెట్ యూనియన్ శాంతికి కాపాడు వుంటుంది.

అంతేకాదు, సోవియెట్ ప్రజలు చైతన్యంతో అందుకు అంగీకరించారు.

అంత క్రమపద్ధతిలోనూ, ప్రజలు తమ అవసరాలను తగ్గించుకొనుడాను దేశాన్ని పారిశ్రామికవంతం చేసుకుని వుండవచ్చు పని చెప్పడానికి నేడు కొందరు ప్రయత్నిస్తున్నారు, కాని ఆ "సిద్ధాంతాలు" అన్నీ తప్పు అని మన అనుభవమే తెల్పుతోంది అనాడు దేశాన్ని అంత త్వరితగతిన పారిశ్రామికవంతం చేసివుండకపోతే రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియెట్ ప్రజలు నాజీ దండయాత్రకు తట్టుకోవడమే గాక, నాజీ సైనిక యంత్రాంగాన్ని తుత్తునియలు చేయగల్గారు. చాలా తూర్పు యూరోపియన్ దేశాల ప్రజలను బానిసత్వం నుంచి విముక్తులను చేయగల్గారు. తమకు సోవియెట్ యూనియన్ శాంతికి కాపాడు వుంటుంది.

ఉపరాష్ట్రపతి

శ్రీ వి. వి. గిరి



"నాకు వదహారుమంది పిల్లలు. దక్షిణ కొద్దీ మనుమలు. మనుమరాండ్రు. మనిషిమనుషులు వున్నారు. అందువల్ల ఖర్చు నియంత్రణ గురించి ప్రచారం చేసే హక్కు నాకు లే" దని ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి మొన్న ఒక సభలో అన్న మాటలు ఆయన సమర్థనికేకాక, నిత్యజీవిత ధోరణికి కూడా మచ్చుతునకలు.

కల్లాకపటంలేకుండా మాట్లాడడం, ఇతరులను నొప్పించకుండానే తిరుగులేని దృఢ సంకల్పాన్ని ప్రదర్శించడం. ధైర్యంగా, నిర్మొగమాటంగా వ్యవహరించడం. ఉపరాష్ట్రపతిలో ఈ గుణగణాలు అయనకు ఆ పదవీ నిర్వహణలోనే కాక, రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఈ కొద్ది కాలంలోనే మంచి పేరు సంపాదించాయి.

మెత్తగా కనిపిస్తూనే కాబేటి కవచాన్ని మించిన గట్టితనాన్ని ప్రదర్శించడం అయనలోని ప్రత్యేకత 1954లో కాఫీబోర్డు చైర్మన్‌గా కేంద్ర ప్రభుత్వ పైఅధికారి ఏకీభవించలేక తన కార్యక్షేత్రం మంత్రి గిరికి శ్రీ గిరి చేసిన రాజీనామా కేంద్ర ప్రభుత్వ నాయకులకు, ముఖ్యంగా అప్పటి ప్రధాని నెహ్రూకు దిగ్భ్రాంతి కలిగించింది.

1947లో ప్రకాశం మంత్రివర్గం పతనమైనప్పుడు కూడా అయన కిష్ట స్థితి ఎదుర్కొనవలసి వచ్చింది. "అజాత శత్రువు"గా వుండడానికి ప్రయత్నించే శ్రీ గిరిగారికి అటు మంత్రివర్గ సభ్యులతో మంచిగా వుంటూ, ఇటు తమ రాజకీయ గురువరేణ్యుడైన ఆంధ్ర కేసరి అనుయాయులతో అనుసంధానంగా వుండడం కష్టమనిపించింది, అయినా అవేశపరులైన ఆంధ్రకేసరి అనుచరి బృందం దృష్టిలో అయన అనుయాయిగానే.

అటు మంత్రివర్గ సభ్యులవారి దృష్టిలో గౌరవనీయుడైన పెద్దమనిషిగాను మన్నలు పొందడం శ్రీ గిరికి చెల్లింది.

నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ రంగంలో వున్నా, రాజకీయ నాయకుడుగా కంటె కార్మికోద్యమ అధినేతగానే అయనకు హెచ్చు ప్రతిష్ఠవుంది. రాష్ట్ర మంత్రి పదవి దగ్గర నుంచి కేంద్ర మంత్రి పదవి, గవర్నర్ గిరి, ఉపరాష్ట్రపతి పదవి వరకు అనేక పదవులను అలంకరించినా "ఒక్కసారి మంత్రి" చేసిన పెక్కుమంది వలె అయన విమర్శలపాలు కాక పోగా, అందరి అభిమానాన్ని సంపాదించడం అయన ప్రత్యేకత.

"ఇతరులను నొప్పించక తా నొవ్వక" వ్యవహరించడంలో ఘటికుడు కనుకనే శ్రీ వి. వి. గిరి పేర రాజకీయ రంగంలో ఇంతగా రాణించారేమోనని పిస్తుంది.

అయితే ముందే చెప్పినట్టు అంత మాత్రాన అయన ఒకరి మెప్పు పొందుటకోసం తన అభిప్రాయాలను మార్చుకుంటారని ఎవరైనా భావిస్తే అది అయన వ్యక్తిత్వాన్ని అపార్థం చేసుకోవడమే కాగలదు

—టి.

జాతీయ పునర్నిర్మాణంలో జపాను, జర్మనీ ఆదర్శం

ఉపరాష్ట్రపతి వి. వి. గిరి ఉద్బోధ

మదురై, ఆగస్టు 25—ప్రస్తుత పరిస్థితులలో దేశం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని ఇటువంటి స్థితిలో మొండి వైఖరికి, వర్గ, వర్ణ, మతకలహాలకు ఎట్టి ఆస్కారంలేదని భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి వి గిరి నిన్న ఇక్కడ అన్నారు.

మన లోటుపాటుల జీవితాన్ని ఇటి దురదృష్టకరమని పేర్కొంటూ మనం ఒక సమైక్యజాతిగా వ్యవహరించలేకపోయినపక్షంలో దేశపు సత్తు అంధకారబంధురమై పోగల ప్రమాదమున్నట్టు శ్రీ గిరి హెచ్చరించారు.

మదురై రామ్‌నాడ్ వాణిజ్య మండలి సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరచబడిన పారమిక హక్కుల పరిపూర్తికి ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలు నిర్వహించాలని అయన అన్నారు.

జాతీయ పునర్నిర్మాణాన్ని ప్రస్తావించి రెండవ ప్రపంచ సంగ్రామానంతరం జపాను, జర్మనీ దేశాలు పూర్తిగా పతనం చెందాయని ఉపరాష్ట్రపతి అన్నారు. అయినప్పటికీ అంతటి గొప్ప నిర్వాణాన్ని కూడా అధిగమించి, అవి సాధించిన పారిశ్రామిక పునరుద్ధరణ, జాతీయ అభివృద్ధి ప్రతిఒక్కరినీ ఆశ్చర్యపరిచాయని అన్నారు. ఇదే సందర్భంలో అయూబ్ మరొక విషయాన్ని గురించి పేర్కొనలేదు అది, ఇండో-పాక్ ఒప్పందం ఇండియా-పాకిస్తాన్-కాశ్మీర్ సమస్య ప్రతిపాదనను నెహ్రూ మృతికి ముందు షేక్ అబ్దుల్లా ప్రతిపాదించాడు, అప్పటి దాన్ని అయూబ్ తిరస్కరించాడు. కాని, 1958 లో అయన ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సమష్టి రక్షణ ఒప్పందం జరగాలని ప్రతిపాదించాడు. అప్పట్లో ఈ ప్రతిపాదనలోని ఉపయోగాలను మనం గమనించలేకపోయాము కాని. ఇప్పుడు దాన్ని గురించి కూడా ఇప్పుడు మనం ఆలోచించవచ్చు. బహుశా సమస్యకాకుండా. అయూబ్ సూచించినట్టు సమష్టి రక్షణ పద్ధతిపై మనం పాకిస్తాన్‌తో ఒరంబు జరిపవచ్చు. ఒడంబడికపై కత్తులు దూసుకొనడం కంటె ఇదే నయం.

విజయదశమికి బట్టల మార్కెట్ ప్రారంభం

విజయవాడ మునిసిపాలిటీ-బట్టల వర్తకసంఘం మధ్య ఒప్పందం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 26 — విజయవాడ బట్టల మార్కెట్ నిర్మాణాన్ని వచ్చే విజయదశమి లోపుగా పూర్తి చేయుటకు, విజయదశమినాడు మార్కెట్‌కు ప్రారంభోత్సవం జరుపుటకు నేడు ఇక్కడ రాష్ట్ర స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ ఎన్. చెంచు రామార

రాష్ట్రంలో కొత్తగా లఘు పరిశ్రమల స్థాపన

జాతీయాభివృద్ధి కార్పొరేషన్‌చే 1066 దరఖాస్తులకు తుది అనుమతి మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 24 —

పరిశ్రమల అభివృద్ధి పథకం క్రింద చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పడానికి వచ్చిన దరఖాస్తులలో 1066 దరఖాస్తులకు సంబంధించి తుది అనుమతిని జాతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మంజూరుచేసినట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు వెల్లడించారు

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి, కార్పొరేషన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ సంయుక్తంగా గత మార్చినెలలో ఒక ఉద్యమాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే.

చిన్నతరహా పరిశ్రమల స్థాపన నిమిత్తం మొత్తం రెండు వేల దరఖాస్తులు వచ్చాయి. వాటి అదనపు మొత్తం తొమ్మిదికోట్ల మేరకు వున్నది. ఇందు నిమిత్తం ఏర్పాటుచేయబడిన ఉన్నతాధికార కమిటీ దరఖాస్తులను స్క్రూటినీ చేసింది.

మొత్తం ఐదు కోట్ల మేరకు వ్యయంతో కూడిన కొన్ని దరఖాస్తులను లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ స్థాయిలోనే ఆమోదించింది. అయితే వీటికి అవసరమయ్యే మంజూరును కొద్ది రోజులలోనే విడుదల చేయాలనని భావించబడుతున్నది.

ఈ పథకంక్రింద లఘుపరిశ్రమలు స్థాపనకొరకు వచ్చిన దరఖాస్తులలో, ఆమోదింపబడిన దరఖాస్తు దారులు స్థాపించబోయే పరిశ్రమకు అయ్యే మొత్తం పెట్టుబడిలో 20 శాతాన్ని వెంటనే చెల్లించవలసి వుంటుంది. మిగిన 80 శాతాన్ని ఋణంగా లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ యంత్రాలరూపంలో లభ్యం చేస్తుంది.

ఆమోదింపబడిన దరఖాస్తులలో 155 దరఖాస్తులు హైదరాబాదునుంచి రాగా, 52 దరఖాస్తులు కృష్ణాజిల్లాకు చెందినవి. కర్నూలు జిల్లాకు మూడవస్థానం ఇవ్వబడింది.

అయితే తక్కువ దరఖాస్తులు అనుమతి జిల్లా నుంచి వచ్చినవి. తరువాత స్థానం మహబూబ్ నగరికు లభించింది.

ఆర్థిక సమస్యలపై ప్రభుత్వం నిర్ణయం

త్వరలో సంభవమని శ్రీ మూర్తీ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 24 — బ్యాంకులపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. త్వరలో ఇన్సూరెన్సు జాతీయకరణతోసహా ప్రధానమైన ఆర్థిక సమస్యలపై ప్రభుత్వం కొద్దిరోజులలో నిర్ణయం గైకొనగలదని ఉపప్రధాని శ్రీ మూర్తీదేశాయి నేడిక్కడ చెప్పారు.

పశ్చిమ యూరోపియన్ దేశాల సర్వాధికారానికు బయటదేరడానికి ముందుగానే ఈ సమస్యపై నిర్ణయం గైకొనడానికి కృషి చేయగలమని ఆయన చెప్పారు.

వ్యతికా గోష్ఠిలో కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ ధరల నిరోధకరణ. వేతనాల స్తంభనకు సంబంధించిన సమస్యలపై వారి, లన ఇంకా పూర్తికాలేదని ఆయన అన్నారు.

ఆగస్టు 31 నుంచి కేంద్ర మంత్రివర్గం సమావేశమై ఈ అంశాలపై నిర్ణయం గైకొనగలదని శ్రీ దేశాయ అన్నారు.

"మంత్రివర్గం ఈ సమస్యలను గురించి ఎంతకాలం తర్కిస్తుంది?" అని అడిగిన ప్రశ్నకు "అవసరమైనంత కాలం" అని ఆయన బదులుచెప్పారు.

తిరుపతి దేవస్థానం పరిపాలన పునర్వ్యవస్థీకరణ

ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, ఆగస్టు 24 — ఇటీవల తిరుపతిలో 19 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన తిరుపతి తిరుమల దేవస్థానం పరిపాలనను పునర్వ్యవస్థీకరించవలసిన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ప్రధానితోపాటు తిరుపతి సందర్శించినే డిక్కడకు తిరిగి వచ్చిన తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ సెప్టెంబర్ 16 వ తేదీన దేవస్థానం ట్రస్టుబోర్డు ఇక్కడ సమావేశమై యాత్రికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చిస్తారని చెప్పారు.

తిరుపతి సంఘటనపై మెజిస్ట్రేట్ దర్యాప్తు నిమిత్తం కోసం నిరీక్షిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

తిరుపతి దుర్ఘటనపై న్యాయ విచారణ

ప్రతిపక్షాల నాయకుల అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 24 — ఈ మధ్య ఎగువ తిరుపతిలో తొక్కిసలాట జరిగి 19మందిమరణించిన సంఘటనపై ప్రస్తుతం మెజిస్ట్రేటుచే జరిపించే విచారణ చాలదని, న్యాయస్థాన విచారణకు పాలకులనుపక్షాలని అన్ని ప్రతిపక్షాల నాయకులు నేడు ప్రభుత్వాన్ని కోరారు. నేడు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో శ్రీ జి లచన్నమరొకటిగుడు ఇట్టి దుస్సంఘటన జరగడానికి కారణం దేవస్థానం నిర్వాహకులు దాని ట్రస్టీల బోర్డు దాన్నులని పేర్కొన్నారు వారికి యాత్రికులు ఇచ్చే కానుకలపై ఉన్నంత శ్రద్ధ దేశపు విదేశప్రాంతాల నుంచి వచ్చే లక్షలాది యాత్రికులకు కల్పించవలసిన సౌకర్యాలపై లేదని వారు విమర్శించారు.

అనంతరంగా వచ్చే యాత్రికుల క్యూను క్రమబద్ధలేకపోవడం క్రమంగలవని నేమని దీనికి పాలకవర్గం బాధ్యత వహించాలని ప్రతిపక్షాల నాయకులు సూచించారు.

ఈ ప్రకటనపై శ్రీ వి. రత్న పవాపతి (జనకాంగ్రెస్), సిహెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) టి నాగిరెడ్డి (మార్క్సిస్టు) శ్రీమతి జె ఊర్మిళాదేవి (రిపబ్లికన్ పార్టీ) బాపట్ల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్) సంతకాలు చేశారు.

భారతదేశంలో జనాభా అదుపు

శ్రీ సి. వి. నరసింహన్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — భారత దేశపు జనాభా పెరుగుదల అదుపు కార్యక్రమానికి బహుళార్థసాధక సమితి అత్యధిక సహాయాన్ని ఇవ్వగలదని సమితి కార్యదర్శి ప్రధాన సలహాదారు శ్రీ సి. వి నరసింహన్ నేడు తెలిపారు. సమితి ఇచ్చే ఈ సహాయం ఆర్థికంగా కాక నిపుణుల సలహారూపంలో ఉంటుందని ఆయన పేర్కొనడం చేశారు.

ఔరంగజేబు కాలంనాటి నాణెములు

నల్గొండజిల్లాలో బయల్పడిన నిధి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, ఆగస్టు 24 — దేవరకొండ తాలూకా తిరుమలపురం గ్రామంలో శ్రీ బద్దారావుకు చెందిన పొలాన్ని దున్నుతూ వుండగా 140 వెండి నాణెములు, కొన్ని మట్టి భరణాలు కలసి బయటపడింది.

మట్టి పాత్రలలో జాగ్రత్తగా దాచబడివున్న ఈ నాణెములు, సగలుకొన్ని శతాబ్దాలనాటి వట.

వెండినాణెములపై వున్న చెక్కడాలను బట్టి ఇవి ఔరంగజేబు కాలంనాటివని తెలుస్తున్నది.

భారత అభివృద్ధికి రుమేనియా తోడ్పాటు

ఢిల్లీలోని ఆ దేశ రాయబారి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — భారతదేశంతో రుమేనియా స్నేహ సంబంధాలను అభివృద్ధి పరచుకున్నదని, ఆర్థిక, సాంస్కృతిక, పెట్రోలియం రంగాలలో సహకరిస్తున్నదని రుమేనియా రాయబారి ఆర్థర్ లిను పేర్కొన్నారు.

ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుంచి చేసిన ప్రసంగంలో భారతదేశంతో సత్సంబంధాలను అభివృద్ధి పరచుకొనడాన్ని రుమేనియా కాపనవరలో ఈమధ్య పలు మార్లు ప్రకటించడం జరిగిందని ఆర్థర్ లిను తెలిపారు.

ప్రజలకు బెంగాల్ పాలకపక్షం అభినందనలు

కలకత్తా, ఆగస్టు 25 —

నేటి బంద్‌లో పాల్గొని విజయవంతం గావించినందుకు సత్సమ బెంగాల్ ప్రజలకు యునైటెడ్ ఫ్రంట్ అభినందనలు తెలిపింది.

భారత అభివృద్ధికి రుమేనియా తోడ్పాటు

క్లాత్ మర్చెంట్సు అసోసియేషన్ సభలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు విమర్శ

మార్కెట్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసేస్థితిలో ప్రభుత్వంలేదని మంత్రి శ్రీ చెంచురామానాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 24 —

విజయవాడ పట్టణం ఒక మురికివాడగా తయారైనదని. రోడ్ల స్థితి అధ్వాన్నంగా వున్నదని కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్. రావు విమర్శించారు.

విజయవాడ మునిసిపాలిటీ పరిస్థితి దాల సందర్శిస్తామని. సంఘ కార్యవర్గ సభ్యులు దీన స్థితిలో వున్నదని, కేంద్రంనుంచి వచ్చ కూడా సమావేశమై ఒక తుది పరిష్కారం జరగాలని అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించబడిన నిధులు మునిసిపల్ సిబ్బంది జీతాలకు వరకు 21 లక్షల రూపాయలు వ్యయపరచిందని, పని పూర్తి చేయలేక సారీ ఒకలక్ష యూనైటెడ్ అధికారులలో సమస్యపడుతోందని అయన తెలియజేశారు.

శ్రీ మద్ది సుదర్శనం ప్రసంగం

పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం సభను ప్రారంభిస్తూ ఐకమత్యం వున్నవారే ఏ పనయినా సాధించవచ్చునని వర్తకులందరూ ఐకమత్యంతో వ్యవహరించడం అవసరమని అన్నారు.

వర్తకులు వ్యాపారాన్ని కొనసాగించడమే కాకుండా పరిశ్రమలను కూడా స్థాపించడమే కాకుండా పరిశ్రమలను కూడా స్థాపించడం దేశ సౌభాగ్యానికి తోడ్పడగలని అయన పేర్కొన్నారు.

విజయనగరం కాపన సభ్యులు త్రియుతులు ఎలిశెట్టి రామారావు, పట్టణ చాంబర్ అధ్యక్షులు వచ్చివుడను వెంకటమ్మారావు, ఇణుకొల్లు వెంకటేశ్వర్లు. గ్రంథి లక్ష్మణ స్వామి, గుడిపాడి పేర్రాజు. మాజేటి రామ మోహనరావు. నిండూరి సాంబయ్య, సంఘ అధ్యక్షులు బాగిదర్ల సంపయ్యా. కార్యదర్శి పి. రంగస్వామి, ఉపాధ్యక్షులు అరివల్లి సూర్యనారాయణ. శ్రీ తేలప్రోలు వెంకటేశ్వర్లు ప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ బోయిరి వెంకటేశ్వర్లు సంఘ వివేదికను సమర్పించారు. సహాయ కార్యదర్శి శ్రీ చలువాది పాండురంగయ్య అభినందనలు తెలియచేశారు.

శ్రీ మూర్తీదేశాయ్‌తో చెస్టర్ బౌల్జ్ భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — అమెరికా రాయబారి చెస్టర్ బౌల్జ్ నేటి సాయంత్రం ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ని కలుసుకొన్నారు.

అమెరికాలో విశ్రాంతి తీసుకొన్న తర్వాత శ్రీ బౌల్జ్ గత వారంలో ఇండియా తిరిగి వచ్చారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక సమస్య :

ఒప్పందంపై అమెరికా, రష్యాలమధ్య అంగీకారం

17 రాజ్యాల నిరాయుధీకరణ సభకు ఉభయ దేశాలచే మునాయిదా సమర్పణ

జినీవా, ఆగస్టు 24 —

అణ్వస్త్రవ్యాప్తినిరోధానికి అమెరికా, సోవియెట్ యూనియన్‌లు సంయుక్తంగా ముసాయిదా ఒప్పందాన్ని నేడు 17 రాజ్యాల నిరాయుధీకరణ సభకు సమర్పించినవి.

ఈ ముసాయిదాను అమెరికా ప్రతినిధి విలియమ్ సాస్టిలీ, సోవియెట్ ప్రతినిధి అలెక్సీ ఎ. రోషిన్‌లు సమర్పించారు.

అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించడానికి గత అయిదు సంవత్సరాలుగా జరుగుతున్న చర్చలలో ఈ రెండు దేశాలు సంయుక్తంగా ఒప్పందం ముసాయిదాను సమర్పించడం అత్యంత ప్రధానమైనది.

అయితే ఈ ఒప్పందం అమలును పర్యవేక్షించడానికి తీసుకొనవలసిన చర్యలపై రెండు దేశాల మధ్య ఇంకా అంగీకారం కుదరలేదు.

ప్రెసిడెంట్ జాన్సన్ వ్యాఖ్య

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధ ఒప్పందంపై అమెరికా, సోవియెట్ యూనియన్‌లు ఒక అంగీకారానికి రావడం. పరిస్థితి మరింత అధ్వాన్నం కాకుండా నిరోధించగలదని ప్రెసిడెంట్ జాన్సన్ వ్యాఖ్యానించారు.

ఈ ముసాయిదాను నిరాయుధీకరణ సభకు సమర్పించినట్టు జినీవా నుంచి ప్రకటన వెలువడిన వెంటనే జాన్సన్ ప్రకటన చేస్తూ దాన్ని అన్ని దేశాలు ఆమోదించేటట్టు చేయడానికి మరింత కృషి జరగాలని జాన్సన్ పేర్కొన్నారు.

భారతీయ దౌత్య అధికారులపై దౌర్జన్య చర్యలు

పాకిస్తాన్‌కు ఇండియా నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — దేశం నుంచి బహిష్కరించిన ముగ్గురు భారతీయ దౌత్య సిబ్బందిని పాకిస్తాన్ పోలీసులు 22వ తేదీన అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు బలప్రయోగంతో తీసికెళ్ళి హింసాకాండకు గురిచేసినట్టు విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి అందిన సమాచారం ప్రాతిపదికగా ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు.

* దేశం విడిచి వెళ్ళిపోవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వంచే ఆదేశింపబడిన ముగ్గురు భారతీయ దౌత్యసిబ్బంది 22వ తేదీ రాత్రి 7.15నిమిషాలకు రావల్పిండిలోని అయూబ్ పార్కులో నిదుస్తూండగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే వారిని అరెస్టు చేయడానికి గల కారణాలను పోలీసులు వివరించలేదు.

పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళినవెంటనే ప్రథమ కార్యదర్శి శ్రీ మహారాజ్ పరూప్ తక్కిన ఇద్దరు అధికారులు శ్రీ ఎస్. కె. ఎస్సీ, శ్రీ ఆర్. పి. వర్మాలను పోలీసులు కార్యాలయంలో తన్నారని, పిడి.లిపోట్లు పొడిచారని, క్రింద పడవేసి ఈడ్చారని ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

భారతీయ దౌత్య సిబ్బందిని అవమానంగా దూషించారు. అంతేకాకుండా వారిని ఎన్నో విధాలుగా బెదరించారు. ఇద్దరు గుర్తు తెలియని పాకిస్తానీలతో కలిసి భారతీయ దౌత్య సిబ్బందిని పోలీసు తీశారు.

భారతీయ దౌత్య సిబ్బంది గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్నట్టు ఏమీ ఆధారాలు లభ్యం కాలేదు.

అయితే మూడు గంటలు తరువాత భారత హైకమిషన్‌కు టెలిఫోన్ చేయడానికి ప్రథమ కార్యదర్శి స్వరూప్‌ను అనుమతించారు.

పాకిస్తాన్ బహిష్కరించిన దౌత్య సిబ్బంది స్వదేశం వెళ్ళే గడువును 24 గంటలనుంచి 48 గంటలకు పొడిగించవలసి నదిగా ఇండియన్ హైకమిషన్ చేసిన అభ్యర్థనను పాకిస్తాన్ తిరస్కరించింది.

పాకిస్తాన్ దుర్మార్గ మహమ్మదీయ పూర్వక వాతావరణం సృష్టించడానికి దోహదకరం కాదని కూడా పేర్కొనడం జరిగింది.

భారత దౌత్యోద్యోగులు ముగ్గురు అయూబ్ పార్కులో ఇద్దరు పాకిస్తానీయులు నుంచి కొన్ని రహస్య పత్రాలను అందుకొంటున్నట్టు పాకిస్తాన్ చేసిన ఆరోపణను "పూర్తిగా సత్యదూరమైనదిగా" అధికార ప్రతినిధి ఒకరు త్రోసిపుచ్చారు.

భారతీయ దౌత్యోద్యోగులు గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్నట్టు ఆధారాలు లేవని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ ప్రభుత్వం బహిష్కరించిన భారతీయ దౌత్యోద్యోగులు ముగ్గురు రేపు ఢిల్లీ చేరకొనగలరని తెలుస్తున్నది.

ఎదమ కార్యదర్శి శ్రీ స్వరూప్ విడుదలకు అవసరమైన అనుమతి పాకిస్తాన్ విదేశాంగ శాఖనుంచి రావిపిండిలో శ్రీ స్వరూప్ ను విడుదల చేయడం సాధ్యంకాదని భారత బార్డర్ అవుట్‌పోస్టుకు పోలీస్ స్టేషన్‌లోని పాకిస్తాన్ అధికారులు చెప్పినట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఇండియా - పాకిస్తాన్ ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడడానికి ప్రతికూల కార్యకలాపాలు చేయకూడదని భారత ప్రభుత్వం భావిస్తున్నది. అయితే ఒక దౌత్య నిపుణుడు నుంచి రహస్య సమాచారం సంపాదించే ప్రయత్నం స్వీకరిస్తుందగా పాకిస్తాన్ హైకమిషన్‌లని గుమాస్తాను పట్టుకోడం జరిగింది. అకారణంగానే అతనిని బహిష్కరించడం జరిగిందని ప్రభుత్వం మరొకసారి పాకిస్తాన్‌కు తెలియజేసింది.

రైల్వేశాఖకు కోటి రూపాయల నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — బెంగాల్ బంద్ పరిణామంగా నేడు రైల్వేశాఖకు కోటి రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్టు అధికారవర్గాల నుంచి అందినవార్తలు తెలుపుతున్నవి.

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోను, పలు చోటికి కూడా కొన్ని వ్యాపింపజేసిన కారణంగా వచ్చిన సమంతా పాలు గూడ్స్‌రైళ్ళు నిలిచి పోవడమే కాకుండా రైల్వే శాఖకు నష్టం వాటిల్లినది. ఒక్క కలకత్తా ప్రాంతంలో గూడ్స్ రైళ్ళు, పాసింజర్ రైళ్ళు నిలిచి పోవడం జరిగింది. 15 లక్షల మేరకు నష్టం వాటిల్లింది

అయూబ్ ఖాన్ ఆరోపణల ఖండన

పాక్ సరిహద్దులలో సేనలను కేంద్రీకరించలేదని ఢిల్లీలో అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — పాకిస్తాన్ సరిహద్దులలో ముఖ్యంగా పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులలో ఇండియా సేనలను కేంద్రీకరించినట్టు ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ చేసిన ఆరోపణలను విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ఖండించారు.

ఈ ప్రకటన భారత ప్రభుత్వానికి ఆశ్చర్యకరంగా వున్నదని ఆయన అన్నారు.

మన సేనలన్నింటిని పాకిస్తాన్ సరిహద్దులలో కేంద్రీకరించినట్టు చేసిన ప్రకటనలో వాస్తవం ఏమీ లేదని ఆయన అన్నారు

లండన్‌లో శ్రీ మూర్తీ కార్యక్రమం

సెప్టెంబర్‌లో 2వ తేదీన బ్రిటిష్ ప్రధానితో చర్చలు

బొంబాయి, ఆగస్టు 24 — ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ లండన్‌లో వున్న నాలుగోరోజులో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌తో చర్చలు జరుపుతారు.

బ్రిటిష్ సమాచారశాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో లండన్ సందర్శించి, ఆ తర్వాత బ్రిటిష్‌లో జరగనున్న కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశానికి హాజరవుతారు.

శ్రీ మురార్జీదేశాయ్ సెప్టెంబర్ ఆరవ తేదీన లండన్ వచ్చి, ఏడవతేదీన ప్రధాని విల్సన్‌తో చర్చలు జరుపుతారు. ఆయనకు ప్రధాని విల్సన్‌గాని, కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి హెర్బర్ట్ బ్రౌన్‌గాని విందు చేస్తారు.

సెప్టెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం ఇండియా తాత్కాలిక హైకమిషనర్ శ్రీ టి. ఎన్. చతుర్వేది శ్రీ దేశాయ్ గౌరవార్థం విందు చేస్తారు.

హాంకాంగ్ సరిహద్దులో చైనా కాల్పులు

హాంకాంగ్ ఆగస్టు 24 — చైనీస్ ప్రదర్శకులు మరకుపాకులతో లోపు స్టేషన్ సరిహద్దు అవతలనుంచి కాల్పులు జరిపారు. ఆ తర్వాత హాంకాంగ్‌లోని వలస కార్యాలయానికి గ్యాసోలిన్ బాంబులతో విస్ఫోటనాలు చేశారు

విధానాలు చేస్తున్న చైనీస్ ప్రదర్శకులపై బ్రిటిష్ సరిహద్దు భద్రతా దళాలవారు కాల్పులు జరిపారు

ఈ దాడి సందర్భంలో చైనా సరిహద్దు వైపునుంచి నాలుగుసార్లు మరకుపాకులతో కాల్పులు జరిపినట్టు ప్రభుత్వోద్యోగులు తెలియచేశారు.

అక్కడకు కొద్ది మైళ్ళ దూరంలో మన కామ్‌లో వద్ద కొంతమంది సరిహద్దుప్రాంతాలపై కాల్పులు జరిపారు. ఈ దాడిని గూర్ఖా సైనికులు త్రిప్పికొట్టారు.

నేటి ఉదయం 40 మంది చైనా ప్రదర్శకులు సరిహద్దును దాటి హాంకాంగ్ కమర్షియల్ రేడియోకు చెందిన రేడియో రిపోర్టర్ నుంచి టేప్ రికార్డరును స్వాధీనం చేసుకొన్నారు.

ఇండియాకు పదిలక్షల టన్నుల అమెరికా గోధుమ

ఒప్పందంపై త్వరలో సంతకాలు

వాషింగ్టన్, ఆగస్టు 24 — శాంతికోసం ఆహారం కార్యక్రమంక్రింద మరి పదిలక్షల టన్నులు లేదా అంతకన్నా ఎక్కువటన్నుల గోధుమను ఇండియాకు సాకలలో పంపడానికి వీలుకల్పించే ఒక ఒప్పందంపై ఇండియా, అమెరికాలు త్వరలో - బహుశా ఈ వారంలోనే సంతకాలు చేయగలవని తెలుస్తున్నది.

ఈ ఒప్పందానికు తుదిరూపు ఇవ్వడం జరుగుతున్నదని. ఈ విషయమై త్వరలోనే ఒక ప్రకటన చేయబడగలదని తెలుస్తున్నది.

గుజరాత్ అసెంబ్లీ సమావేశం వాయిదా

అహ్మదాబాద్, ఆగస్టు 24 — గుజరాత్ అసెంబ్లీ నేడు వాయిదా పడింది. అసెంబ్లీ తిరిగి వచ్చే ఫిబ్రవరిలో సమావేశం కానుంది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ వైఖరి

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ వైఖరిని గురించి ప్రశ్నించగా వారి వైఖరి ఇండియా విధానాన్ని పోలివున్నదని శ్రీ దేశాయ్ చెప్పారు.

ప్రపంచశాంతికి చైనా వల్ల ప్రమాదం

ఇండియా, జపాన్‌లు గుర్తించినట్టు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ వివరణ

ఆర్థిక, రాజకీయరంగాలలో ఆసియన్ దేశాల మధ్య సహకారం అవసరమని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 —

సైన్యం సమస్యలపై ఇండియా, జపాన్‌ల మధ్య ఏకీభావం కలదని, శాంతికి చైనా ప్రమాదకారి అని ఉభయదేశాలు అంగీకరించినవని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడిక్కడ చెప్పారు.

ఆర్థిక, రాజకీయ రంగాలలో ఆసియన్ దేశాల మధ్య ప్రాంతీయ సహకారం అవసరాలను గురించి ఇండియా, జపాన్‌లు అంగీకరించినట్టు ఆయన వెల్లడించారు.

ప్రాంతీయ సహకారం ఏర్పాటుచేయడం గురించి ప్రస్తావిస్తూ కొత్తరోజులలో ఇప్పుడే చెప్పడం కష్టమని. ఈ రెండు దేశాలు, తదితర దేశాలుకూడా ఈ విషయమై మరింత చర్చలు జరపవలసివున్నదని ఆయన అన్నారు.

ఆసియన్ దేశాల సంస్థ పైకి కూటమిని ఏర్పాటు చేయకుండా నిర్దిష్టమైన ప్రయోజనాలను కృషిచేయాలని ఆయన అన్నారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టంచేసుకోవాలన్న లక్ష్యంతో జపాన్ పర్యటించానని. దాన్ని దృష్టిలో ఉంచుకొంటే జపాన్ నాయకులతో తన సంభాషణలు సంతృప్తికరమైనవని ఆయన అన్నారు. జపాన్ సహాయాన్ని అర్థించడానికి జపాన్ వెళ్ళలేదని ఆయన స్పష్టం చేశారు.

ఆసియన్ దేశాలమధ్య ప్రాంతీయ సహకారాన్ని గురించి జపాన్ చేసిన ప్రతిపాదనను బలపరచడానికి ఇండియా సిద్ధంగావున్నదని. అయితే ఈ ప్రతిపాదనకు ఒక రూపు మిగ్గవలసి వుంటుందని ఆయన అన్నారు.

అయితే దాని తుదిరూపం ఎలా వుండేది ఈ దశలో చెప్పజాలమని ఆయన అన్నారు.

చైనా విస్తరణ కాంక్షను ప్రతిఘటించడానికి ఆసియన్ దేశాలు బలపత్తరంగా రూపొందాలని ఉభయదేశాలు భావించినట్టు ఆయన చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ వైఖరి

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ వైఖరిని గురించి ప్రశ్నించగా వారి వైఖరి ఇండియా విధానాన్ని పోలివున్నదని శ్రీ దేశాయ్ చెప్పారు.

టిబెట్ కు స్వయం పాలన

టిబెట్ స్వయం పాలన ప్రతిపత్తిని చైనీయులు రద్దుచేయడాన్ని విషయమై బ్రిటిష్ కాయుచేసిన ప్రకటనల గురించి విపరీతంగా వివరించినదిగా కోరగా. "వివరించడాని కేమున్నది? స్వయం ప్రతిపత్తి అంటే స్వయం ప్రతిపత్తే టిబెట్ అంటే టిబెట్" అని శ్రీ మూర్తీ సమాధానమిచ్చారు.

పంచాయతీరాజ్ సంచి సమాజాభివృద్ధి శాఖ వేర్పాటు: డాక్టర్ జాకబ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 24 —

పంచాయతీ రాజ్ శాఖ నుంచి సమాజాభివృద్ధి శాఖను వేరు చేయాలని సమాజాభివృద్ధి జాతీయ సంస్థ డీన్ డాక్టర్ జి. జాకబ్ నేడు పేర్కొన్నారు.

ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌లు సంయుక్తంగా నిర్వహించిన జర్నలిస్టుల కిడిగా కేంద్రంలో ప్రసంగిస్తూ. పంచాయతీ రాజ్ శాఖ, సమాజాభివృద్ధి శాఖల పనులు వేర్వేరుగా వుంటాయని. అందువల్ల రెండు శాఖలు వేర్వేరుగా వున్నప్పుడే సమాజాభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం సాధ్యమని డాక్టర్ జాకబ్ పేర్కొన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ఏ అభయం కొనం ఏర్పాటు చేశారో, ఆ అభయం స్వయం కృషిమార్గం వ్యక్తికి అనుగుణంగా లెనట్టు ప్రభుత్వం అవగాహన చేసుకొన్నదని. అందువల్ల పంచాయతీరాజ్ ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలకే ఈ కార్యక్రమాన్ని గించారని ఈ పద్ధతి కూడా మంచి పద్ధతి కిన్నలేదని, పంచాయతీరాజ్ గ్రామాలలో ఉద్రిక్తతను పెంచడానికి దారితీసినదని డాక్టర్ జాకబ్ చెప్పారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థతో సమాజాభివృద్ధిని ముడిపెట్టడం ఈ అనర్థానికి దారి తీసినదని అయన పేర్కొన్నారు.

అందువల్ల పంచాయతీ రాజ్, సమాజాభివృద్ధి సంస్థలను వేరుపరచడం అవసరమని డాక్టర్ జాకబ్ ఉద్ఘాటించారు. అయితే అవ్యయికూడా పంచాయతీ రాజ్‌కు గణనీయమైన ఎతిథి, సామర్థ్యంగల కార్యక్రమ అధికారుల బృందం సహాయం లేకుండా పంచాయతీ రాజ్ విజయవంతం కాజాలదని అయన చెప్పారు.

ప్రస్తుతం వున్నట్టుగా సమితి, జిల్లాపరిషత్తుల స్థాయిలో అధికారాన్ని ఒక వ్యక్తికి హస్తగతం గావించే బదులు, కొందరు వ్యక్తులతో కూడిన బృందానికి ఆ అధికారాలను అప్పగించడం యుక్తమని అయన అన్నారు

పీకింగ్‌లోని బ్రిటిష్‌దౌత్యసిబ్బంది కుటుంబాలు

స్వదేశం తీసుకొని రావడానికి లండన్ ప్రయత్నం

లండన్, ఆగస్టు 24 — పీకింగ్‌లోని బ్రిటిష్ దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్న దౌత్య సిబ్బంది కుటుంబాలను అత్యవసరంగా తరలించడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నట్టు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటనలో పేర్కొన్నది.

అయితే ఈ సమయంలో బ్రిటన్ ప్రతిపాదనలకు చైనా అధికారులనుంచి ఎట్టిసమాధానం రాలేదు.

రెడ్‌గార్డు బ్రిటిష్ దౌత్యోద్యోగులపై గత మంగళవారం నాడు దాడి చేసినప్పటి నుంచి చైనా అధికారులతో ఎట్టి తరహా సంప్రదింపులు జరపవలసిన అవసరమని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

బ్రిటిష్ దౌత్య సిబ్బంది కుటుంబాలవారు దౌత్యకార్యాలయంనుంచి తమ గృహాలకు తిరిగి వచ్చినట్టు వార్తలు అందినవి.

ప్రొఫెసర్ నిర్మల్‌కుమార్ బోస్

న్యూఢిల్లీ, ఆగస్టు 24 — షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషనర్‌గా ప్రొఫెసర్ నిర్మల్‌కుమార్ బోస్ నియమితులైనారు. ఆయన ఒక సంవత్సరంపాటు ఈ పదవిలో వుంటారు.

రాజస్థాన్‌లో 74 కోట్ల వ్యయంతో రాగి గనుల త్రవ్వకానికి ఉద్దేశించిన కార్యక్రమం 1969 అక్టోబర్‌లో ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు జైపూర్ వార్త.

హైదరాబాద్‌కు రాష్ట

పీకింగ్‌లో రెడ్‌గార్డు ప్రదర్శనలు

పోప్‌ను నిరసిస్తూ నినాదాలు

బెల్గ్రేడ్, ఆగస్టు 25 — పీకింగ్‌లో నిన్న అనేక దేశాల రాయబార కార్యాలయాలముందు రెడ్‌గార్డు ప్రదర్శనలు జరిపారు. నిన్నటి ప్రదర్శనలలో ముఖ్యమైనది పోలెండ్ రాయబార కార్యాలయంవద్ద జరిగినది

ప్రామాణ్యవాదానికి, రివిజనిజానికి వ్యతిరేకంగా రెడ్‌గార్డు నినాదాలు చేశారు. అయితే కొత్తగా పోప్‌ను కూడా వారు నిరసించారు.

పెట్రోలు. తనిఖీరాయపు కమిషన్ ఉద్యోగులతో చేసుకున్న నిధి ఒప్పందాలను అమలు పరచాలని కోరుతూ ఇద్దరు ఉద్యోగులు ఆగస్టు 25వ తేదీ ఉదయం నుంచి నిరాహార దీక్ష ప్రారంభించారని అహ్మదాబాద్ వార్త.

తీవరం మునిసిపాలిటీ కౌండరు నోటీసు

తీవరం మునిసిపాలిటీ కార్యకర్త లేదా వారి అధికారమువొందిన వ్యక్తిచే 5.9.67 తేదీ సాయం 4 గంటలవరకు పిల్లి కౌండర్లు తీసికొనవలెనని, ఆదేరోజు సాయం 4.30 గంటలకు హాజరయిన పెద్దరుద్దార్ల సమక్షములో కౌండర్లు తెరవబడును. ఒక్కొక్క షెర్యూలుకు రూ. 2/- చొప్పున 2.9.1967 వరకు తీవరం, మునిసిపల్ ఆఫీసులు కార్యాలయం పనిచేయు రోజులలో కౌండరు షెర్యూళ్ళు మరియు డాక్యుమెంట్లు పొందవచ్చును.

క. నెం. పని వివరణ

1. శ్రీ అ. ట్రిప్‌ట్యూబ్ కంపెనీవారి పైపు ఫ్లూరోసెంట్, వాటర్‌లైట్ స్ట్రీట్ లైట్ ఫిక్చర్స్ అన్ని ఫిక్చరేసి కలుపుకొని

ఎస్టిమేటు మొత్తం: రూ. 7500/-
ఎర్నెస్టుమనీ డిపాజిట్: రూ. 375/-

2. మునిసిపల్ ఫ్లూట్ & వ్లవర్ మార్కెట్లు నిర్మించుట కొరకు ఎంట్రిసిలేసను చేయుట

ఎస్టిమేటు మొత్తం: రూ. 4000/-
ఎర్నెస్టుమనీ డిపాజిట్: రూ. 200/-

(సం) సయ్యద్ అహమ్మద్,
కార్యదర్శి

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ కాకినాడ.

వాటాదార్లకు నోటీసు

పదునొకండవ వార్షిక సాధారణ సమావేశము

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ సంస్థకు వాటాదార్ల పదునొకండవ వార్షిక సాధారణ సమావేశము 1967 సెప్టెంబరు 30వ తేదీ బుధవారము మధ్యాహ్నము గం॥ 3.00 లకు కాకినాడలో జీడికోట్లు లోగల కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు ఈ క్రింది కార్యక్రమము జరుపుటకు సమావేశమగునని యీ దుమూలముగా తెలియజేయడమైనది.

1. ది 31 మార్చి 1967 వంతున కంపెనీతో అంతమయ్యే సంవత్సరమునకు ఆడిట్టు చేయబడిన ఆస్తి అప్పులతట్టు మరియు లాభ నష్టముల ఎట్టిటెలను, అందుపై ఆడిటర్ల నివేదికయును, డైరెక్టర్ల నివేదికయును ఎరిగిగహంచి, ఎరిగించి అమోదించుట

2. వంతు ప్రకారము పరమించుచున్న శ్రీ ఏ. వీరరాఘవరావుగారిస్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. వీరు తిరిగి ఎన్నిక కాబడుటకు అర్హులయినందున తమ అనుమతిని తెలుపుచున్నారు.

3. వారి ప్రకారము పరమించుచున్న శ్రీ ఏ. అప్పన్నదొరగారిస్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. వీరు తిరిగి ఎన్నిక కాబడుటకు అర్హులయినందున తమ అనుమతిని తెలుపుచున్నారు.

4. ఆడిటర్లను నియమించి వారి వేతనములను నిర్ణయించుట. పరమి చుచున్న ఆడిటర్లు మెస్సర్సు బ్రహ్మయ్య అండు కో నిజయవాడవారు తిరిగి నియమించబడుటకు అర్హులై యున్నారు.

(బోర్డు అనుమతి ప్రకారము)
ది సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ తరపున
యస్. వి. పి. ఎ. దలపతిరావు
డైరెక్టరు
మేనేజింగు ఇంచార్జు.

కాకినాడ.
8.8.1967.

సూచన:— 1. వార్షిక సాధారణ సమావేశమునకు హాజరయి ఓటు చేయుటకు హక్కుకలిగిన ఏ వాటాదారు అయినను తనకుబదులు సమావేశమునకు హాజరయి ఓటు చేయుటకు ఎవరినైనను నియమించవచ్చును ఇతను కంపెనీ మెంబరుగా ఉండవలసిన అవసరము లేదు ప్రాక్సీ ఫారము ఇందుతో జతపరుచబడినది. ఈ నియామకము అమలులో కి వచ్చుటకు వీలుగా నియామక పత్రము సమావేశమునకు ముందు 48 గంటలకు తక్కువకాకుండా కంపెనీకి చేరవలెను.

2. వారి చిరునామాలో ఏ మార్పూ మార్పు వున్నయెడల వాటాదార్లు వెంటనే కంపెనీకి తెలియచేయవలసినదిగా కోరబడుచున్నారు.

3. కంపెనీయొక్క వాటాలను బదిలీ చేయు వు పత్రములు 6.9.1967 మొదలు 20.9.1967 వరకు రెండు రోజులు సహా మూసియుండును.

కాంగ్రెసులో చీలికలు తేవడానికి ప్రతిపక్షాల ప్రయత్నాలు

— శ్రీ చవాన్ తీవ్ర విమర్శ

పూనా, ఆగస్టు 25 —

కాంగ్రెసులో చీలికలు తేవడానికి కొన్ని ప్రతిపక్షాలు అనుసరిస్తున్న విధానాలను కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ నిన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు కార్యకర్తల నడిలో మాట్లాడుతూ కొందరు ప్రతిపక్ష నాయకులు తాము కాంగ్రెసులో నుంచి బయటకు రాలేకున్నట్లు ప్రచారం చేశారని శ్రీ చవాన్ అన్నారు. వీరితోపాటు ప్రధానితో తనకు అభిప్రాయ భేదాలు వచ్చినట్లు కూడా వారు ఒక కల్పన సృష్టించారని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి తమ నాయకురాలని దేశ సమైక్యతను దృష్టిలో వుంచుకోవడంతో పాటు సిద్ధాంత కారణాలు కూడా మమ నాయకత్వాన్ని తాము అమోదించడానికి కారణాలని శ్రీ చవాన్ అన్నారు. పార్టీ ఎప్పుడు గడబిడలకు సంబంధించి. సిద్ధాంతాలను అమలుజరిపడానికి సంబంధించి కొట్టు వేదాలివాయాలు ఉండడం సహజమేనని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితి జరగకుండా ఉండే పార్టీ మృత ప్రాయమైనట్టేనని ఆయన అన్నారు అటువంటి పార్టీ కేవలం ఒకవ్యక్తి అభిప్రాయాన్ని ప్రతిబింబించగలదని శ్రీ చవాన్ అన్నారు.

కాంగ్రెసులో ఎన్ని అభిప్రాయాలు అది ఒక ఒక వ్యక్తి భావాలను ప్రతిబింబించే పార్టీ కాదని మనం చాలా గా చెప్పవచ్చునని పార్లమెంటు మధ్య హోంమంత్రి వ్యాఖ్యానించారు.

71వ కాంగ్రెసు మహాసభలు

ఈ సంవత్సరం జనవరి మొదటి వారంలో మహారాష్ట్రంలో జరుపనున్న 71వ కాంగ్రెసు మహాసభలను విజయవంతం చేయడానికి సహకరించవలసిందిగా శ్రీ చవాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు మహాసభలు సంగీలో జరుగుతాయని ఆయన అన్నారు.

అందుకు సంగ్లీని ఎన్నుకున్న కారణాన్ని వివరించుతూ ఇంకా రాష్ట్రాలు మంచి వచ్చే కాంగ్రెసు వాదులు మహారాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికి చేసిన కృషిని తెలుసుకోగలందులకు తాము ఆ కార్యక్రమం చేసినట్లు హోం మంత్రి అన్నారు. ముఖ్యంగా సహకార రంగంలో మహారాష్ట్ర ప్రభుత్వం గొప్ప అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు.

కాంగ్రెసు మహాసభలను జయప్రదం చేయవలసిన బాధ్యత కార్యకర్తలమీద ప్రధానంగా ఉందని ఆయన అన్నారు. అందుకు ఆర్థిక సహాయం కూడా కావలసి వుంటుందని ఆయన అన్నారు. మొత్తం నిన్న చిన్న సంగాల రూపంలో సమకూరితే అది తనకు గర్వకారణం కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు

కాంగ్రెసేతర ప్రభుత్వాలను తీవ్ర పద్ధతుల ద్వారా కూలగించాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలవల్ల కాంగ్రెసు నాయకులకు ప్రమాదమని ఆయన అన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలలో కన్ను అనేకమంది నాయకులు స్వాతంత్ర్య సమర లో పాల్గొన్న దేశభక్తులని ఆయన అన్నారు. కొందరు చిన్న చిన్న మార్పులతరకు కూడా కాంగ్రెసువారేనని ఆయన అన్నారు.

నల్గురు పిల్లలు కలవారికి నిర్బంధ కుటుంబ నియంత్రణ

హరియానా ప్రభుత్వం సుముఖత్వం

అంబాలా ఆగస్టు 25 — నల్గురు పిల్లలు కలవారికి నిర్బంధ కుటుంబ నియంత్రణను అమలు చేయుటకు తమ ఆమోదాన్ని హరియానా మంత్రిమండలి ఉపసంఘం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినది.

స్థానిక సంస్థల కుటుంబ నియంత్రణ సమీక్షణ తరగతులందు హరియానా ప్రభుత్వ కుటుంబ నియంత్రణ డిప్యూటి డైరెక్టర్ శ్రీ ఆర్. ఎన్. చోప్రా ఈ విషయాన్ని వెల్లడిచేశారు కుటుంబ నియంత్రణను అమలుపరచడంపై మంత్రిమండలి ఉపసంఘం మరొక్కసారి ఇతర మాట్లాడినదని కూడా చేసిందని ఆయన తెలిపారు.

నగల కోసం దంపతుల హత్యాప్రయత్నం

యువకుని అరెస్టు

బరియా యు.పి. ఆగస్టు25 — పాగంజ్ బరియా స్టేషనుకు పెట్రోలింగ్ వెళ్తున్న ఇద్దరు దంపతులను మొన్న రాత్రి ఒక యువకుడు కత్తితో పొడిచి వారి వద్దనున్న ఆభరణాలను దొంగిలించుకొని పారిపోవాలని ప్రయత్నం చేసినట్లు తెలుస్తున్నది.

కార్యకర్త విడుపురూ తీవంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఈ యువకుణ్ణి పట్టుకొని పోలీసులకు అప్పగించడం జరిగింది.

ఈ సంఘటన రాజపుర్‌పూర్ రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద జరిగింది. అప్పుడు ఆ స్టేషన్ ఆ దంపతులు. ఈ యువకుడు తప్ప ఇంకెవరూ లేని తెలుస్తున్నది

సెప్టెంబర్ 11న సమ్మె పై ఐ. ఎన్. టి. యు. సి. హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 25 — సెప్టెంబర్ 11వ తేదీన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టే సమ్మెపై భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తన నైతికతను వ్యక్తం చేసింది.

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఐ. ఎన్. టి. యు. సి. కి పంపిన పత్రంలో కరువుభత్యం విషయమై 11 సెప్టెంబరున విచ్ఛిన్నపూర్వక సమ్మెను చేయడానికి అయ తమవంతుకలిగించిన తన అసంతృప్తి సంఘాలకు అదేశాలను పంపినట్టు తెలియచేసింది.

ఢిల్లీలో శాంతి మహాసభ

ఆదివారం ఉపప్రధాని మురార్జీచే ప్రారంభం

న్యూఢిల్లీ ఆగస్టు 25 — ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ఇక్కడ ఆదివారం నాడు శాంతి మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. గాంధీ శాంతి సంస్థ ఆధ్వర్యాన జరిపే ఈ సభకు దాదాపు మూడు వందల మంది ప్రముఖ పౌరులు, రాజకీయ నాయకులు నిర్మాణ కార్యకర్తలు హాజరవుతారు. శ్రీ కె. జి. సుబ్రమణ్యం మీగిలిన ఏర్పాట్లు చేస్తారు.

ఈ సంస్థ ప్రతినిధి శ్రీ జి. రామచంద్రన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శాంతి మహాసభ ప్రజాస్వామ్యంలో నిర్బంధ ధోరణులు, శాంతి పరిపోషణలో పౌరుల బాధ్యతలను గురించి ప్రధానంగా చర్చిస్తుందని తెలిపారు.

దైనందిన ప్రకటనలో దౌర్జన్య చర్యలు పెరుగుతూ ఉండటంవల్ల అశాంతియైన వాతావరణం ఏర్పడి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల సంస్థలు సవ్యంగా పనిచేయడానికి వీలులేకుండా పోతున్నదని మోహన్ లాల్, బండ్లు ఉద్రిక్తతనిచ్చే ప్రజాస్వామ్య అభివృద్ధికి నష్టకారి అని కూడ ప్రజలకు తెలుపవలసిన్నామని ఆయన అన్నారు.

ఇండియా, యుగోస్లావియా, ఆరబ్ రిపబ్లిక్‌ల మధ్య పారిశ్రామిక సహకారానికి సంబంధించిన కార్యాచరణ బృందాలు ఢిల్లీలో సమావేశమైనప్పటి చిత్రం. దీనిలో యుగోస్లావ్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సిల్జాక్‌ను (ఎడమనుంచి ఆరవవారు), భారతీయ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎస్. రామచంద్రన్‌ను (ఎడమ నుంచి మూడవవారు) చూడగలరు

ఇండియాలో పాక్ గూఢచారి చర్యలు

రాజకోట, ఆగస్టు 25 — భావనగరంలో నిన్న పోలీసులు పాకిస్తానీ గూఢచారి అనిపించుకున్నవారు గులామ్ ఖాన్‌ను అరెస్టు చేశారు.

నిషిద్ధ ప్రాంతంలోకి అతడు ప్రవేశించి అనుమానాస్పద పరిస్థితిలో తిరుగాడు సమయంలో పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు కావడిన గూఢచారి భావనగర్ హోటల్‌లో మారుపేరుతో వుంటున్నాడు అనేకమందికి అనేక పేర్లను చెప్పాడు.

ఆ పట్టణంలో పేపరు క్లబ్బులో పత్యుత్తరాలతో పాకిస్తాన్ గూఢచారి చేరాడు.

అతనివద్దనుంచి పోలీసులు అనేక పత్రాలను స్వాధీనపరచుకొన్నారు.

కలకత్తాలో మరొక గూఢచారిపై కేసు విచారణ

మెహర్ చాదరి అనే మెహదీన్ చాదరిపై వున్న రెండు కేసుల విచారణ ప్రారంభం కావున్నది. మెహర్ పాకిస్తాన్ గూఢచారి అని అనుమానిస్తున్నారు. ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, ఉర్దూ భాషలలో మాట్లాడే మెహర్‌కు అనేక మారుపేర్లు వున్నాయి.

1959-60 లో అప్పటి పాకిస్తాన్ డిప్యూటి హైకమిషనర్‌కు రహస్యంగా సమాచారం అందజేసిన నేరానికి మెహర్ తోపాటు మరొక ముగ్గురు భారతీయులు ఒక కేసులో నిందితులు.

మరొక కేసులో తప్పుడు చెక్ జారీచేసి వత్తిడి పెంగాల్ ప్రభుత్వాన్ని మోసగించినందుకు మెహర్‌పై విచారణ జరుగుతున్నాయి. ఎరువు సప్లయి విషయంలో తొంగ చెక్కు 7,500 రూపాయలకు యిచ్చి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని మోసగించారు.

ఇండియా, జపాన్ వాణిజ్య విస్తరణ

సెప్టెంబర్‌లో సంప్రతింపుల నిమిత్తం భారత పారిశ్రామిక ప్రతినిధివర్గం ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 —

సెప్టెంబర్ నెలలో జపాన్‌కు పది రోజులపాటు వెళ్ళే భారత పారిశ్రామిక ప్రతినిధివర్గం, జపాన్ పారిశ్రామిక వేత్తలు, అధికారులతో ఇండియా జపాన్ వాణిజ్య విస్తరణను గురించి సంప్రతిస్తుంది. ఈ ప్రతినిధివర్గంలో పది మంది సభ్యులు ఉంటారు.

భారత, జపాన్ దేశాల ఆర్థిక పరిస్థితి కూడా ఈ ప్రతినిధివర్గం పరిశీలిస్తుంది. ఆసియాలో ప్రాంతీయ ఆర్థిక సహకారం గురించి జపాన్ ఇండియాలు చర్చించిన పత్రము కూడ ఈ ప్రతినిధివర్గం తర్కించగలదు.

1966లో భారతదేశం జపాన్‌కు 13 కోట్ల 80 లక్షల డాలర్ల విలువచేసే సరకులను ఎగుమతి చేసింది భారత దేశం జపాన్‌కు ఎగుమతి చేసిన వాటిలో ఇనుపఖనిజం ఉన్నా ఇతర సరకులు ఉన్నాయి.

జపాన్ నుంచి మనం దిగుమతి చేసుకున్న సామగ్రి విలువ 14 కోట్ల 50 లక్షల డాలర్లు ప్రస్తుతం 170 పరిశ్రమలు జపాన్ సహకారంతో నిర్వహింపబడుతున్నాయి. వీటిలో 30 పరిశ్రమలలో జపాన్ పెట్టుబడులు వున్నాయి. మిగతావాటికి జపాన్ సాంకేతిక సహాయం మాత్రమే లభిస్తున్నది. భారత దేశంలోగల విదేశీ పెట్టుబడులు 935 కోట్లలో జపాన్ పెట్టుబడుల విలువ 13 కోట్లు.

శ్రీనగర్‌లో హర్తాళ్

కల్లోలిత ప్రాంతాలలో పైనిరగస్తీ

శ్రీనగర్, ఆగస్టు 25 — నిన్నటి కల్లోలం వందర్భంగా నేడు నగరంలో ఎక్కువ నాగరదుకాణాలను మూసివేశారు. పోలీసులు ముఖ్యమైన ప్రాంతాలలో వుంటారు. కల్లోలిత ప్రాంతాలలో కొన్నిచోట్ల పైన్యం కూడా గస్తీ తిరుగుతున్నది.

నేటి నుంచి మూడు రోజుల పాటు అన్ని పాఠశాలలను, కళాశాలలను మూసివేశారు

నేడు పెద్ద బజారులో ముస్లిం లు ఊరేగింపు జరిపారు.

అస్సాం రాష్ట్రంలో లఘు పరిశ్రమల అభివృద్ధి

విస్తృతంగా ఉద్యమం

గౌహతి, ఆగస్టు 25— అస్సాం రాష్ట్రంలో లఘుపరిశ్రమల అభివృద్ధి కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వశాఖ విస్తృత ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నది.

లఘుపరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కె. ఎల్. నంజప్ప నాయకత్వంలో నివుణుల బృందం గౌహతికి వచ్చింది. వీరు రాష్ట్రపు వివిధ ప్రాంతాలలో పర్యటించి లఘుపరిశ్రమల దాడులు ఎదుర్కొనే ఇబ్బందులు, వారి అవసరాలను వివరిస్తారు.

మన దేశంలో పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలలో అస్సాం మూడవది. ఈ పట్టికలో మొదటిది రాజస్థాన్, రెండవది బీహార్ ఆ రాష్ట్రాలలోకూడా లఘుపరిశ్రమల అభివృద్ధికి కృషి జరుగుతున్నది.

మలేసియా గుర్తింపుకు జకర్తా నిర్ణయం

కిలంపూర్, ఆగస్టు 25 — మలేసియాను ఇండోనేసియా ఈ నెలాఖరులోపు గుర్తించగలదని జకర్తాలో ఇండోనేసియా విదేశాంగ మంత్రి అదంమాలిక్ చేసిన ప్రకటనపట్ల పరిశీలన జరుగుతున్నదని ఇక్కడి అధికారులు తెలిపారు.

అయితే అధికార రీత్యా తమకు ఎట్టి సమాచారం అందలేదని మలేసియా పరిశీలకులు అధికారులు అన్నారు.

యెమెన్ సంక్షోభం పరిష్కారానికి సూడాన్ కొత్త పథకం

—ఈజిప్టు, సౌదీ అరేబియాల సమ్మతి

కయిరో, ఆగస్టు 25 —

యెమెన్ సంక్షోభం పరిష్కారానికి సూడాన్ సూచించిన పథకంపై ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్‌కు, సౌదీ అరేబియా రాజు ఫైజల్‌కు స్థూలంగా అంగీకారం కుదిరింది.

సూడాన్ ప్రధాని మహమ్మద్ అహమ్మద్ మహగూబ్ ఈ రెండు దేశాల నాయకులను కలుసుకొని యెమెన్ సమస్యపై సంప్రతింపులు జరిపిన ఫలితంగా ఈ అంగీకారం కుదిరింది.

సూడాన్ పథకానికి సంబంధించిన వివరాలను రూపొందించడానికి ఉభయ దేశాల నాయకులు కార్టూమ్‌లో సమావేశం కాగలరని కూడా ఆయన తెలిపారు.

కొత్త పథకం ప్రకారం ఐక్య అరబ్ రిపబ్లిక్ సైన్యానికి బదులు యెమెన్‌లో అల్జీరియా, బ్రిటిషేతర సూడాన్ సైనికదళాలు వుంటాయి యెమెన్ భవిష్యత్తు నిర్ణయించడానికి సైనికేతర జరగగలదు.

ఈ పథకం గురించి తమతో సంప్రతించలేదని అందువేత తాము ఈ ఒప్పందానికి కట్టుబడి వుండవలసిన పనిలేదని యెమెన్ వర్గాలవారు అంటున్నారు.

చైనాలో రెండు అమెరికన్ విమానాలక్రూల్చివేత

చర్చించేందుకు పార్లమెంటును సమావేశపరచ నవసరం లేదని బ్రిటిష్ ప్రధాని వివరణ

లండన్, ఆగస్టు 25 — రెండు అమెరికన్ విమానాలను చైనా భూభాగంపై కూల్చివేసిన సంఘటనను గురించి చర్చించడానికి పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవశ్యకతలేదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న పేర్కొన్నారు.

బ్రిటిష్ పార్లమెంటు తిరిగి అక్టోబర్‌లో సమావేశం కానున్నది.

చైనాలో అమెరికన్ విమానాలని కూల్చివేయడం దృష్ట్యా వెంటనే పార్లమెంటును సమావేశపరచాలని లేబర్ ఎం. పి. కోరారు.

అమెరికన్ విధానంలో మార్పు రాలేదని కూడా ఈ సందర్భంలో ప్రధాని విల్సన్ వివరించారు

చైనాలో కియాంగ్సి ప్రాంతం కమాండర్‌తు ఉద్వాసన

మావో వ్యతిరేక చర్యలను ప్రోత్సహించాడని ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 25 — కియాంగ్సి ప్రాంతం కమాండర్ జనరల్ యుజిషాన్‌ను చైనా కమ్యూనిస్టు పార్టీ ఇటీవల పదవి నుంచి తొలగించినట్టు కొమింటాంగ్ చైనా గూఢచారి వర్గాలద్వారా తెలియవచ్చింది.

మావో వ్యతిరేకవర్గాల చర్యలకు అయిన ప్రోత్సహించినట్టు ఆరోపించడం జరిగింది. కియాంగ్సి రాష్ట్రంలో మావో వ్యతిరేక కార్యకలాపాలను సైనిక దళాలు సమర్థించినవని, గ్రామీణ ప్రాంతంలో విదారిని రేత గొట్టి, రవాణా వ్యవసను ధ్వంసం చేసేందుకు రైతులను వినియోగించడం జరిగిందని ఆ వర్గాలవారు అంటున్నారు.

జనరల్ యు చైనా రక్షణమంత్రి లిన్ పియావోకింద మంచూరియాలో అనేక పదవులలో పనిచేశారు. లిన్ పియావోకు ఓత్సవ పాత్రుడుగా ఇంతకుపూర్వం జనరల్ యును పరిగణించడం జరిగింది.

వయస్సు: 31.8.67 నాటికి 18.28 ఏళ్ళ వయస్సు వు డివలెను.

ఫిజికల్ ఫిట్ నెస్: ఎత్తు 170 సెం.మీ. ఛాతి 80.01 సెం.మీ; 85 09 సెం.మీ. (విస్తరించినప్పుడు) కంటిచూపు- ప్రతి కంటికి 6/12 రిడి. 0 6 కాని. జె. 2 కాని బదికన్ను 6/6 రిడ్స 0.5 జె ఐ. మరియు ఎడ కన్ను 6/63 రిడి 1 కాని జె 6 షెడ్యూల్డు కాస్టులు/ట్రైబ్‌ల అభ్యర్థులకు ప్రివెలెస్ ఇవ్వబడును

మంచి దేహసౌష్ఠవంగల అభ్యర్థులు తమ వయస్సు, విద్య మొదలైన వివరాలుగల పోస్టుకార్డు కాపీని జతపరిచి, హ్యూటి ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి ఆర్. పి. హెడ్‌క్వార్టర్స్ ఆర్. కె. పురం న్యూఢిల్లీ 22 అన్న చిరునామాకు 1967 సెప్టెంబరు 15వ తేదీలోగా చేరునట్లు పంపించవలెను.

పేపిడ్ పైన కాన్వాసింగ్ అయినా సూచనగా పరిగణించబడును. అభ్యర్థులు తమసంతకం ఇయ మీద ఇంటర్వ్యూ హాజరయి తర్వాత ప్రకటించబడు ప్రదేశములో పికెటర్ చెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ చేయించుకొనవలెను పికెటర్ చెసు జరుగు సమయము తగిలే ఎట్టి గాయాలైనను ప్రతి పరము చెల్లించుబడ్డాడ అధికారులకు లేదని పత్రపుంచుకొనవలెను ఇండియాలో ఏ ప్రదేశములో అయినను సర్వీసు చేయుటకు సిద్ధముగా నుండవలెను davp 561 15.,67

అమెరికాచే ఇరాన్‌కు విమానాల సప్లయి

వాషింగన్, ఆగస్టు 25 — రెండు స్కాడ్రన్ల పాటంజెట్ ఫైటర్ బాంబర్లను అమెరికా ఇరాన్‌కు సప్లయి చేస్తున్నది.

ఇందుకు అవసరమైన నిధులను అమెరికా ఐదు కోట్ల రూపాయలు సమకూర్చింది.

ఇరాన్‌కు అమెరికా ఆయుధాలను సప్లయి చేయడానికి పెనెట్ వ్యతిరేకించినప్పటికీ తాము ఇతర దేశాల నుంచి ఆయుధాలను కొనుగోలు చేసుకోవగలమని ఇరాన్ షా నిన్న అమెరికన్ అధికారులతో అన్నారు. ఇరాన్ షా ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు.

అమెరికన్ విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాంలో

సైగాన్, ఆగస్టు 25 — ఉత్తరవియత్నాంలో అమెరికన్ ఫైటర్ బాంబు విమానాన్ని కూల్చివేయడం జరిగింది.

చైనా సరిహద్దుకు 30 మైళ్ళదూరంలో జరిగిన విమానదాడి సందర్భంలో అమెరికన్ విమానాన్ని ఉత్తర వియత్నాం కూల్చివేసింది.

నైజీరియా అంతర్యుద్ధం

ఫెడరల్ ప్రభుత్వ సైనిక దళాల పురోగమనం

లాగోస్, ఆగస్టు 25 — నైజీరియా ఫెడరల్ సైనిక దళాలు బిఆఫ్ యుద్ధరంగంలో విజయం సాధించడంతో ఎలాయన మవుతున్న వైపాలు తిరుగుబాటు సైనికులలో సందిగ్ధం ఏర్పడినట్టు ఇక్కడి ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది.

ఇదే యుద్ధరంగంలో అనేకమంది వైపాలు తిరుగుబాటు సైనికులను వైదిగా కూడా పట్టుకొనడం జరిగింది.

వైపాలు రాజధానికి 15మైళ్ళవరకు నైజీరియా ఫెడరల్ సైనిక దళాలు పురోగమించాయి.

యుద్ధరంగంలో పంతవించిన భారీవస్తాలు ప్రస్తావ్య వైపాలో పర్యంద సైనిక సమీకరణ ప్రారంభించడం జరిగింది.

సెంట్రల్ రిజర్వు పోలీస్

ఆపిడాతులు (సబ్-ఇన్‌స్పెక్టర్‌లు) నావలెను. ఈ పోస్టుల జాతీయతకం, కాని, మెట్రిక్ పాసైన అభ్యర్థులు ది జీతం: రూ. 168-8-200-ఇరి.8-256 ఇంకా కేంద్ర ప్రభుత్వ రేట్లలో అదనపు అలవెన్సులు ఇచ్చిదరు. అదే లేకుండా పనికి పొర్యం, యూనిఫారాలు సమకూర్చబడును.

క్వాలిఫికేషన్‌లు: గ్రాడ్యుయేట్ అయి వుండవలెను. ఎన్.సి.సి. "సి" సర్టిఫికేట్ కాని ఆర్మీ క్వాలిఫికేషన్ కాని వుండవలెను అభ్యర్థులు. క్రీడలలో ప్రావీణ్యం వున్నయెడల అవి అదనపు అర్హతగా పరిగణించబడును.

వయస్సు: 31.8.67 నాటికి 18-23 ఏళ్ళ వయస్సు వు డివలెను.

ఫిజికల్ ఫిట్ నెస్: ఎత్తు 170 సెం.మీ. ఛాతి 80.01 సెం.మీ; 85 09 సెం.మీ. (విస్తరించినప్పుడు) కంటిచూపు- ప్రతి కంటికి 6/12 రిడి. 0 6 కాని. జె. 2 కాని బదికన్ను 6/6 రిడ్స 0.5 జె ఐ. మరియు ఎడ కన్ను 6/63 రిడి 1 కాని జె 6 షెడ్యూల్డు కాస్టులు/ట్రైబ్‌ల అభ్యర్థులకు ప్రివెలెస్ ఇవ్వబడును

మంచి దేహసౌష్ఠవంగల అభ్యర్థులు తమ వయస్సు, విద్య మొదలైన వివరాలుగల పోస్టుకార్డు కాపీని జతపరిచి, హ్యూటి ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి ఆర్. పి. హెడ్‌క్వార్టర్స్ ఆర్. కె. పురం న్యూఢిల్లీ 22 అన్న చిరునామాకు 1967 సెప్టెంబరు 15వ తేదీలోగా చేరునట్లు పంపించవలెను.

పేపిడ్ పైన కాన్వాసింగ్ అయినా సూచనగా పరిగణించబడును. అభ్యర్థులు తమసంతకం ఇయ మీద ఇంటర్వ్యూ హాజరయి తర్వాత ప్రకటించబడు ప్రదేశములో పికెటర్ చెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ చేయించుకొనవలెను పికెటర్ చెసు జరుగు సమయము తగిలే ఎట్టి గాయాలైనను ప్రతి పరము చెల్లించుబడ్డాడ అధికారులకు లేదని పత్రపుంచుకొనవలెను ఇండియాలో ఏ ప్రదేశములో అయినను సర్వీసు చేయుటకు సిద్ధముగా నుండవలెను davp 561 15.,67

పరిపరిశోధకులకు ప్రపంచ ఆహార సంస్థ బహుమతులప్రదానం

న్యూఢిల్లీ, ఆగస్టు 25— పరి ఉత్పత్తి పెంచడంద్వారా ఆకలిచావులకు ఆహార సంక్షోభ వ్యవసాయ పద్ధతి ప్రదానం చేసిన 1200 డాలర్ల విలువగల బహుమతిని భారత అమెరికా శాస్త్రవేత్తలు పంచుకొన్నారు.

వరికి సంబంధించి కొత్తరకాలు, దాని పరిరక్షణపై పరిశోధించిన ఒక వ్యక్తికి సైనికేతర వ్యవసాయ పరిశోధనాలయానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ పి. ఎల్ కెనెకి 400 డాలర్లు బహుమతి ఇచ్చారు.

కటక్‌లోని కేంద్ర వరి పరిశోధక సంస్థకు చెందిన ఎస్ ఎస్ ఎస్ ఆర్. సాహూ, ఎ. కె. ఐయ్యోపాధ్యాయులకు వేరొక వ్యక్తంపై 400 డాలర్లు బహుమతి దాడు

అమెరికాలోని లూయిసియానా వ్యవసాయ పరిశోధక కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ పీటర్ టి. రిటన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాక్స్ డి. పాల్కువర్‌లకు 400 డాలర్లు ఇచ్చారు.

న్యూఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనసంస్థకు చెందిన శ్రీ డి. ఎస్. శ్రీవాస్తవ శ్రీ వై ఏ రావులు ఇండియాలోపరికి ఎక్కే చీడపీడల నివారణపై సమర్పించిన పత్రానికి కూడా ప్రశంసలు లభించాయి.

నాగవిద్రోహులకు ప్రోత్సాహం

ప్రభుత్వ విధానాలపై హిందూ నాగ శాంతిసంఘ నాయకుని విమర్శ

జైపూర్ ఆగస్టు25— భారతప్రభుత్వం, విద్రోహవాగాల మధ్య జరిగే ఎట్టి సంప్రతింపులైనా తిరుగుబాటుదారులకు స్వతంత్ర ప్రతిపత్తిని ఇచ్చే స్థితికి తేగలవని హిందూ నాగ శాంతిసంఘం ఉపనాయకుడు శ్రీ ఎస్. పి. కాప్రి పేర్కొన్నారు.

ఒక పత్రికా ప్ర

సమాజాభివృద్ధిసాధనకు బ్లాకు సిబ్బంది అవిరళ కృషి

శ్రీకాకుళంసభలో సమాచారమంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, ఆగస్టు 26.

కేవలం ఆర్థికాభివృద్ధి సాధించినంత మాత్రాన మన సామాజికాభివృద్ధి కార్యక్రమం పూర్తి అయినట్టు భావించరాదని, ఆర్థికాభివృద్ధితోపాటు, సాంఘిక, సామాజిక, విజ్ఞాన రంగాలలో కూడా తగినంత అభివృద్ధి సాధించిన నాడే మానసికంగా మానవుడు సంతృప్తి చెందుతాడని అదే నిజమయిన సామాజికాభివృద్ధి అని, అలాంటి సంయుక్త సామాజిక విజ్ఞాన వికాసాలు ప్రజల కందరకు కలిగించడానికే సమాచార పౌరసంబంధాల శాఖ కృషి చేస్తుందని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ణించారు.

ఇటీవల ఢిల్లీలో ఎలుపుడు ప్రముఖుల సమక్షాన "మధ్యవర్గ దుర్యోధన" ఏకపాత్రాభినయం చేసి ప్రశంసలు పొందిన విజయవాడ కళాస్తవ్యులు శ్రీ వెంట్రప్రగడ నారాయణరావుకు విజయవాడ జర్నలిస్టుల వాట్యమండలివారు సన్మానం చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన బి.డి.ఓ. ల సాంఘిక విద్య అర్హనైజర్లు, ముఖ్యపేషికలు గ్రామసేవికల సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి స్థానికాయిల్ బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసర్లు ముఖ్యంగా సోషల్ ఎడ్యుకేషన్ అర్హనైజర్లు ముఖ్యపేషికలు గ్రామసేవికలు దీక్షగా కృషి కావాలన్నారు.

మన ప్రణాళికలు, పంచాయతీరాజ్ కార్యక్రమాలు సామాన్యప్రజలు ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నవని, ఆ రంగంలో ఆర్థికాభివృద్ధి చాలావరకు సాధించామని ఆయన అన్నారు.

అది సంపూర్ణం కావడానికి ప్రజలలో సాంఘికంగా మార్పు కొనిరావాలని, సంయుక్త సామాజిక జీవనంవల్ల అశక్తి కలిగించాలని శ్రీ కొండా లక్ష్మణ్ వివరించారు.

మంత్రి విశ్వ ఉదయం నిశాపట్టంనుంచి శ్రీకాకుళం వచ్చారు. వారికి కలెక్టర్ శ్రీ దక్షవర్తి, ఆర్.డి.ఓ శ్రీ లక్ష్మీనారాయణ, డి.ఎస్.పి. శ్రీ సూర్యనారాయణ, డి.పి.ఆర్.ఓ. శ్రీ ప్రకాశరావు శాసన సభ్యులు శ్రీ సిమ్మా జగన్నాథం, శ్రీ పోతుల గున్నయ్య, శ్రీ తంగి సత్యనారాయణ, శ్రీ నుప్పిన్న శ్రీ అప్పల నరసింహం నాయుడు ఎదితర ప్రముఖులు స్వాగతం చెప్పారు.

ఎస్పార్ పరిధయాలయిన తరువాత కలెక్టరాఫీసులో జరిగిన విందులో పాల్గొని, మంత్రి జిల్లా ఎత్తికా విలేకరులతో గోష్ఠి జరిపారు. సమాచార పౌరసంబంధాల, కార్యక్రమంలో పత్రికా విలేకరుల సహకారం గురించి వివరించారు.

జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూచి అవసరమైన మార్పులు చేయ్యడానికి, ఆ కార్యక్రమాలకు తగిన ప్రచురణ యివ్వడానికి అనువుగా విలేకరులు జిల్లాలో రెండుమూడు నెలల కొకసారి ఒక్కొక్క ప్రాంతం వెళ్ళి చూడాలని సూచించారు.

ఆ తరువాత జిల్లా పరిషత్తు ఆఫీసులో జిల్లాలో వి.డి.ఓ.లు, ఎం.ఇ.ఓ.లు, ముఖ్యపేషికలు గ్రామసేవికల సమావేశం జరిగింది. ప్రభుత్వం సమాచార-పౌర సంబంధాల శాఖ ఎక్కువ ప్రయోజనకరంగా-ప్రజోపయోగకరంగా ఎలా చేయడానికి తలపెట్టి ఈ శాఖ కార్యకలాపాలు విస్తృతం చేయడానికి-ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడూ ఈ శాఖ కార్యక్రమాల ద్వారా ఎక్కువ ఎక్కువలు పొందడానికి అనువుగా నిర్ణయించిన కార్యక్రమాన్ని గురించి మంత్రి వివరంగా చెప్పి ప్రభుత్వంతో సహకరించమని కోరారు.

జిల్లా వ్యవసాయ కార్మికుల సభ

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన వ్యవసాయ కార్మికుల సభకు వెడుతూ మంత్రి దారిలో శ్రీ జగన్నాథం యింటికి వారు నడిచివస్తున్న శ్రీకాకుళం చూశారు అక్కడ జరుగుతున్న కార్యక్రమాల గురించి ఎదారించి వారికి తగు సూచనలిచ్చారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంత్రికి శాసన సభ్యులు శ్రీ అప్పల నరసింహం నాయుడు, శ్రీ పోతుల గున్నయ్య ఎత్తుకుడు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంటు శ్రీ పట్టా పాత్రుడు మంత్రికి స్వాగత వచనం పలికి సమర్పించారు. చేనేత పారిశ్రామికుల కొస్కరా వారికి నూతన వస్త్రాలు బహూకరించారు.

పాతపట్నం శాసనసభ్యుడు కాంగ్రెస్ నాయకులు పి. ఎం. పి. ఎల్యుబుడు శ్రీ వలరొతు జగన్నాథం జిల్లాలో కూలీల సమస్యలు ముఖ్యంగా వ్యవసాయ కూలీల యిబ్బందులు వివరించి వారికి తగిన సహాయం చేయాలని కోరారు. తరువాత శ్రీ పోతుల గున్నయ్య జిల్లాలో వ్యవసాయ కూలీల హరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ తీర్మానాల రూపంలో ఒక వినతిపత్రము సమర్పించారు. శ్రీ మీసక సుబ్బన్న గిరిజనుల సంక్షేమాన్ని గురించి సూచనలు చేశారు.

మంత్రి వారందరికీ తగు విధంగా సమాధానచెబుతూ ప్రభుత్వం ముఖ్యంగా కార్మిక, కర్షకుల సంక్షేమానికి, గిరిజనుల సంక్షేమానికి కాయకష్టులు కృషిచేస్తుందని, ప్రజాప్రతినిధులంతా గ్రామసీమలకు వ్యవసాయ కూలీ సరఫరాకారులు వారి వారి గ్రామాలలో కూలీల వ్యవసాయ కూలీల, కూలి, వేతనాల విషయంలో అన్యాయం జరగకుండా చూడడానికి కూడా నిర్ణయం చేస్తున్నామని చెప్పారు.

అనేక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పి. ఎం. పి ఎల్యుబుడు శ్రీ వలరొతు జగన్నాథం జిల్లాలో కూలీల ముఖ్యంగా వ్యవసాయ కూలీల యిబ్బందులు వివరించి వారికి తగిన సహాయం చేయాలని కోరారు. తరువాత శ్రీ పోతుల గున్నయ్య జిల్లాలో వ్యవసాయ కూలీల హరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ తీర్మానాల రూపంలో ఒక వినతిపత్రము సమర్పించారు. శ్రీ మీసక సుబ్బన్న గిరిజనుల సంక్షేమాన్ని గురించి సూచనలు చేశారు.

మంత్రి వారందరికీ తగు విధంగా సమాధానచెబుతూ ప్రభుత్వం ముఖ్యంగా కార్మిక, కర్షకుల సంక్షేమానికి, గిరిజనుల సంక్షేమానికి కాయకష్టులు కృషిచేస్తుందని, ప్రజాప్రతినిధులంతా గ్రామసీమలకు వ్యవసాయ కూలీ సరఫరాకారులు వారి వారి గ్రామాలలో కూలీల వ్యవసాయ కూలీల, కూలి, వేతనాల విషయంలో అన్యాయం జరగకుండా చూడడానికి కూడా నిర్ణయం చేస్తున్నామని చెప్పారు.



అయ్యంగి హాలీసేల్ కాన్ మర్చెంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును, ఆయన ప్రక్కన రాష్ట్ర మంత్రి శ్రీ చెంచు రామానాయుడును చిత్రంలో చూడవచ్చు

లోండకు నాలుగు వేలటన్నులబియ్యం

వెంటనే పంపించాలని శ్రీ వి. బి. రాజుకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 25— శాసన సభ్యులు శ్రీ ఎన్. రామచంద్రరెడ్డి, శ్రీ నరసింహారెడ్డి ఎలిగే, శ్రీ వి. బి. రాజు మంత్రి శ్రీ వి. బి. రాజుకు ఒక వినతిపత్రం సమర్పిస్తూ, నల్గొండ ప్రజల అవసరాలను తీర్చే నిమిత్తం నల్గొండకు వెంటనే నాలుగువేల టన్నుల బియ్యాన్ని పంపవలసిందిగా అభ్యర్థించారు.

పటణ ప్రాంతాలలో 130. గ్రామీణ ప్రాంతాలలో 207 కొత్త దరల దుకాణాలు పెట్టవలసి వున్నప్పటికీ బియ్యాన్ని పంపిణీ చేయడం లేదని వారు పేర్కొన్నారు.

నల్గొండజిల్లా కలెక్టర్‌ను సంప్రతించి బియ్యం కోటాను వెంటనే పంపించవలసిందిగా సివిల్ సప్లయిస్ కమిషనరీను శ్రీ వి. బి. రాజు ఆదేశించారు.

ఇలా హెచ్చు చేసిన కోటాను వనపర్తి నగర్ గోదాముల నుంచి సరఫరా చేయగలమని మంత్రి వాగ్దానం చేశారు.

గుంటూరులో సాహితీ సదస్సు సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు ఆగస్టు 25— సాహితీ సదస్సు సమావేశం శ్రీ అమరేంద్ర అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగినది. శ్రీ పడాల కొటయ్యనాయుడు స్వాగతం చెప్పారు.

ప్రముఖ చిత్రకారుడు శ్రీ వడ్లపట్లదేవ్ "భావనలు, బిలువులు" అను విషయంపై ప్రసంగించారు.

శ్రీ బొలిశెట్టి నారాయణమూర్తి "లిపి-సంస్కరణ" పై ప్రసంగించారు.

శ్రీ కొండవీటి వెంకటకవి "వసుధరిత పరిధయం" అనే విషయంపై మాట్లాడారు.

శ్రీ సంజీవదేవ్, శ్రీ కొండవీటి వెంకటకవి ప్రసంగించినప్పుడు శ్రీ పడాల కోటయ్యనాయుడు సభ్యులు చదివారు.

సాహిత్య సదస్సు అధ్యక్షులు డాక్టర్ కె. సదాశివరావు అభినందనలు తెలియచేశారు

రేపల్లెలో ఫైర్ స్టేషన్ అవసరత

సేవాసంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఆగస్టు 25— తాలూకా అభివృద్ధి సేవాసంఘం ఎస్తోత సమావేశం 20 వ తేదీన ఇక్కడి కోఆపరేటివ్ బ్యాంకు హాలులో జరిగినది. కవగాల సర్పంచి జాబ్ మహమ్మదు హనీఫ్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ప్రభృతులు సేవాసంఘం ఉద్దేశ్యాలను, లక్ష్యాలను వివరించారు.

రేపల్లెలో ఫైర్ స్టేషను వెంటనే నెలకొల్పాలనీ, సుమారు రేపల్లె రోడ్డుకు పశ్చిమాన తగిన మరమ్మతులు చేయించవలెనని, తాలూకాలో వ్యవసాయాభివృద్ధికి, మురుగునీటి వసతులు కల్పించడానికి ప్రభుత్వం పూనుకొనవలెనని తీర్మానించారు.

ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ కాకూరి శీతారామయ్య ప్రసిడెంటు. ఉపాధ్యక్షులు: ప్రభృతులు మాదల వెంకట్రాయుడు కొల్లిపర నరసింహారావు జి దొరసామి ప్రధానకార్యదర్శి: శ్రీ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు. ట్రజరర్: శ్రీ పెనుమర్తి—శ్రీరామశాస్త్రి మరి 30 మంది సభ్యులు.

తిరుపతి మునిసిపాలిటీ

రజతోత్సవాలు

తిరుపతి ఆగస్టు 25— తిరుపతి మునిసిపాలిటీ రజతోత్సవాలు వచ్చేవారం జరపాలని పట్టణ మునిసిపాలిటీ నిర్ణయించింది.

ప్రజాస్వామ్య పరిరక్షకు కృషి

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 25 — నెల్లూరు జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జిల్లా హౌస్ కార్యాలయంలో జరిగినది.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ జనరల్ ఎన్నికల తరువాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కాంగ్రెసువాదులను కోరారు.

సభకు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.పుచ్చలపల్లి సుందరయ్యగారు అధ్యక్షత వహించారు.

పూర్వాలక శాఖామంత్రి శ్రీ ఎన్ చెంచు రామానాయుడు పేదల పారుదల శాఖామంత్రి శ్రీ కిలం పుల్లారెడ్డి జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ జి.వి.కొండయ్య శ్రీ పిన్నెల కంటి రామయ్య శ్రీ బొమ్మా శేషుడ్డి, భాషామొహిద్దీన్ ప్రభృతులు కాంగ్రెసు కార్యకర్తలు పార్టీ నాయకత్వాన్ని గురించి ఉపన్యసించారు

అయినవోలు గ్రామంలో ప్రత్యర్థివర్గాల ఘర్షణ

పోలీసులచే ఖాళీ తూటాలు గాలిలోకి ప్రయోగం

హైదరాబాద్, ఆగస్టు 25— మంగళగిరికి సమీపంలో వున్న అయినవోలు గ్రామంలో పరస్పరం కలహించుకుంటున్న ప్రత్యర్థి వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు ఖాళీ తూటాలను గాలిలోకి ప్రేల్చారు.

అనేక హెచ్చరికలు చేసిన తర్వాత పోలీసులు ఈ చర్యకు పాల్పడ్డారని ఇక్కడకు అధికారిక రీత్యా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ సంఘటన శనివారం నాడు సంభవించింది.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తి ముక్తావళి. 6.50 ఇతరుల దరలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కిరణ. 7.30 అమరవాణి. 8.00 ఆంధ్రంలో వార్తలు. 8.30 పొమ్మరిల్లు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 3.00 జీవితోదయం నాటిక సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 రుక్మిణీకళ్యాణం-హరికథాకాలక్షేపం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్య బృందం. 6.25 ప్రకటింపబడును. 6.30 ఎంట సీమలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వెలుగు బాట. 7.30 సరసవినోదిని - సమస్యాపూరణం. 7.45 మన సంస్కృతి ప్రసంగం. ప్రసంగం. 7.50 శ్రీకృష్ణలీలలు గ్రామఫోన్ రికార్డులు 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంలో. వార్తలు. 10.35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యఘోష, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కిరణ, 7.30 అమరవాణి. 7.45 సుగమసంగీత. 8.00 ఆంధ్రంలో వార్తలు. 8.30 సంగీతామృతం మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 లలితసంగీతం, 2.10 బాలవినోదం, 2.00 జీవితోదయం నాటిక సా॥ 6.30 స్థానిక ప్రకటనలు, 6.35 విజయవాడ వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు. విరామసంగీతం. 6.30 వ్యావసాయిక వివరాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట 7.30 సమస్యాపూరణం. 7.55 విరామసంగీతం. 8.15 ఈ మాసపు పాట. 8.20 చిత్రసీమ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే. 11.00 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రవీథి. 2.20 సుగంధసంగీతం. 2.30 బిబ్బో కేటయి. సా॥ 10.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం,మంగళగానం. 6.40 బజారుదరలు. 6.55 వాద్యసంగీతం: 7.30 చిత్రగానం. 10.30 మధురగీతం 10.55 ఆంగ్లంలోవార్తలుమ॥12.00 కీర్తనమాల. 12.30 సూర్యకాంతి. 1.20 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. 3.00 శ్రోతల కోరిన పాటలు. 6.15 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.15 రేడియో న్యూస్‌రీల్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 చిత్రగానం. 12.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాసు ఎ వలె. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాసు ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.30 మద్రాసు ఎ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 కళారంగం. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో 2.00 లేతమనసులు సంక్షిప్త శబ్దచిత్రం వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు 6.20 సాంఘిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు 7.00తెలుగులో వార్తలు. 7.15 వాద్య సంగీతం. 7.30 గీతమాలిక. 8.30 ఇతర ప్రాంత సంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి

మాతృభాషలో ఉన్నత విద్యాబోధన

బందరు సభలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 25 — స్థానిక హిందీ ప్రేమీకుండలిలో గత మార్చి నుంచి ఉచిత హిందీ తరగతులలో హిందీ నవ్యవిశారద విద్యార్థులకు పీడ్కోలు ఇచ్చే సందర్భంగా పీడ్కోలు సభ శ్రీ హిందీ మహోన్నత పాఠశాలలో మొన్న జరిగినది. డాక్టరు దాలిపర్తి సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. డాక్టరు పోతరాజు శోభనాద్రి వందనసమర్పణ చేశారు. స్వాగతం పలికారు. శ్రీ చలమంతోట్టి శేషగిరిరావు కార్యదర్శి నివేదికలో మండలి చేస్తున్న కృషిని తెలియపరచారు

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఆర్ చక్రధరరావు తమ ఉపన్యాసంలో హిందీయేతర ప్రాంతీయులు హిందీని తప్పక నేర్చుకొనవలసి వున్నదన్నారు. గవర్నమెంట్ వొకేషనల్ అప్ స్కూల్ శ్రీ సభకు ఎం యిలు తమ ఉపన్యాసంలో హిందీ వల్ల ప్రభుత్వం సభకి ఎల్లి ప్రేమ చూపుతున్నదన్నారు.

మండలి అధ్యక్షులు శ్రీ కొడాలి ఆంజనేయులు గారు దీగారి నిర్మాణ కార్యక్రమంలో హిందీ మొదటిది. దేశ మన జాతీయభాష "హిందీ" గాక, హిందూస్తానీ అని, హిందీ, సంస్కృత, అరబ్బీ, పారసీ భాషా పదాలతో కలిసిన "హిందీ కి "హిందూస్తానీ అని గాంధీ నామకరణం చేశారని. అది మన జాతీయ భాష అని వక్కాణించారు. మాతృభాషలో ఉన్నతవిద్య బోధించడానికి ఆయన వ్యతిరేకించారు.

శ్రీ చలమాని సుబ్బారావు అతిత్వరలో నేర్చి హిందీ బోధనాశాస్త్ర కాలంలోనే ఆశయ వ్యక్తపరిచారు.

నాటక సంస్థ వార్షికోత్సవం

బందరు, ఆగస్టు 25— స్థానిక మునిసిపల్ బిల్డింగు పేట హాలులో రామానాట్య మండలి వార్షికోత్సవం జరిగింది. సభలు శ్రీ పిసియాల ఉందవేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సమితి అధ్యక్షులు డాక్టరు బొర్రా సుబ్బారావు స్వాగతం చెప్పారు.

ప్రముఖ రచయిత శ్రీ వడ్డి కృష్ణారావు వ్రాసిన "ఎవరిది మోసం" అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. రచయితలు వడ్డి కృష్ణారావు, తరిగండ సుబ్బారావు. ఎం. రామచంద్రరావు శ్రీ పద్మనాభం, బి. వి. స్వామి. ప్రభుత్వసేవి దుర్గాప్రసాదరావు వి.రామచంద్రరావు, బొర్రా నాగేశ్వరరావు శ్రీమతి రాజేశ్వరి, కుమారి పి. కాయిరాజు వివిధ పాత్రలు ధరించారు శ్రీ కె.వి.పి. దాసు సంగీతాన్ని సమకూర్చారు.

టేకశెట్టిపాలెం-అంతర్వేది రోడ్డు

నిర్మాణానికి దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, ఆగస్టు 25— "ప్రజాపనులకు గుర్తుండని పట్టుత్వం ప్రజాప్రభుత్వమేకాదు కాగా అర్థిక వనరులు సమకూర్చుకొని ప్రజాప్రయోజనాలు అమలుకావడంలో కొన్ని నిర్మాణాలు ముందు కొన్ని ఏముక చేపట్టడం జరుగుతుంది అందువల్ల ప్రజలు విరుత్సాహపడనవసరం లేదు. టేకశెట్టిపాలెం నుంచి అంతర్వేది ఆలయాల వరకు ఎనిమిది మైళ్ళ పర్యంతం మెటలి రోడ్డు వేయడానికి సాంకేతిక దర్యాప్తు పర్యటన ప్రారంభించ వలసినదిగా ఇవుడే చీఫ్ ఇంజనీరుకు ఆదేశాలు ఇస్తున్నాను" అంటూ రోడ్డు-భవనాల శాఖామంత్రి శ్రీ కె.వి. నరసింగరావు అంతర్వేది ఆలయ ప్రాంగణంలో జరిగిన సభలో ఇటీవల అభిప్రాయపడ్డారు.

సభకు అధ్యక్షత వహిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చరిత్రను వివరించారు. మంత్రులకు సన్మానపత్రాలు బహూకరించారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణమూర్తి, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ అచ్యుతరామయ్య పెంటరాగా మంత్రులు రుద్రరాజు నిర్మాణం చేయ వలసినదిగా రోడ్డును తనిఖీ చేశారు సమితుల అధ్యక్షులు శ్రీయుతులు మంగెన వేణుగోపాలం, కోళ్ళ సత్యనారాయణమూర్తి వి. డి. ఓ. శ్రీ జి. బాలకృష్ణమూర్తి మంత్రులతో వున్నారు.

అంతర్వేది సర్పంచ్ శ్రీ పసమాలి స్వామి, శ్రీ పిళ్ళా నాగేశ్వరరావు శ్రీ బాబూరావు ప్రభృతులు. ఆలయ ట్రస్టీలు శ్రీ రుద్రరాజు భీమరాజు. శ్రీ గోపరాజు సుందరరావు మంత్రులకు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

"కొండవీటిసీమ" పత్రిక

ఆవిష్కరణోత్సవం

చిలకలూరిపేట ఆగస్టు 25— "కొండవీటిసీమ" అభ్యుదయ పత్రికను ఇక్కడినుంచి ప్రచురించడం ప్రారంభించారు. తొలిసంచిక ఆవిష్కరణోత్సవం మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ పి.వి. బాలకృష్ణారావు అధ్యక్షతన జరిగినది. శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ పత్రికను ఆవిష్కరించారు.

సర్వశ్రీ పొత్తూరి వరసింహారావు తొటపల్లి రత్నం, ఎమిడి రాములు. డి.వి. కోటేశ్వరరావు. కొప్పురావూరి సత్యనారాయణ, బద్దు రామలింగం, బద్దు సత్యనారాయణ, కరణం నరసింగరావు మురికిపూడి సత్యనారాయణాచార్యులు. శ్రీ కృష్ణ వెంకటేశ్వర్లు తొన్నలగడ్డ రామలింగారావు దూళిపాళ్ల సుబ్రహ్మణ్యం మొదలగువారు ప్రసంగించారు.

శ్రీ కోట సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

పల్లెలు:బస్తీలు

పాలకొల్లు: గీతా మందిరంలో స్వామి బ్రహ్మానంద సరస్వతి బాలుర్మాన్య దీక్ష వహించిన సందర్భంగా ప్రతి రోజూ ఉదయం సాయంకాలాలలో శ్రీ మహోన్నత సహస్రనామార్చన, కుంకుమ పూజ ఉపన్యాసం శ్రీ వెంకటేశ్వర సుప్రభాతసేవ గీతాపారాయణం సాయంకాలం సామవంతీన ఆడుగుతున్నాయి ఏకాదశి రోజున ఉపవాసం ద్వాదశి రోజున కుంటి గుడ్డి వాళ్ళకు విశేషాలంగులకు, పేదవారికి అన్నసంతర్పణ చేశారు.

నంద్యాల: స్థానిక గ్రామసేవక సెంటర్ ప్రిన్సిపాల్ ఐ.ఎల్. నరసింహారావు ఆధ్వర్యాన పోషకాహార విజ్ఞానవ్యాప్తి కార్యక్రమాన్ని ఆవరణలో పెట్టారు. పెరటితోటల పెంపకాన్ని గురించి బోధిస్తూ, పనస రక్షణ చేస్తున్నారు చుట్టుపక్కల గ్రామాలన్నీ తిరిగి వివిధ రకాల కూరగాయల విత్తనాలు పంపిణీలు చౌక ధరలలో పనస చేస్తున్నారు కార్యక్రమంలో జి.టి.సి విశారదా సంస్థ అధ్యక్షులు శ్రీ పి. అజేయ పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా ఎల్.ఎల్.ఎ ఉద్యోగుల సంఘం కొత్త కార్యవర్గం

ఏలూరు, ఆగస్టు 25 — ఇటీవల ప్రదమంగా పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీలో పనిచేసే ఉద్యోగుల పర్యవసాన సమావేశం ఏలూరులోని కేంద్ర గ్రంథాలయంలో జిల్లా సెక్రటరీ శ్రీ మనోరంజనరెడ్డి అధ్యక్షతన జరిగినది. కొన్ని సభ్యులు. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీస్ వైస్ చైర్మన్ శ్రీ కె.వి.ఎస్ లక్ష్మయ్య నాయుడు ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశంలో కింది జిల్లా ఎల్.ఎల్.ఎ. ఉద్యోగుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ పేకేటి లాలా అహమ్మద్ ఉపాధ్యక్షులు: టి.టి. సాంబశివరావు కార్యదర్శి: కుమారి వసంత ఎలియమ్మ సంయుక్త కార్యదర్శి శ్రీ జల్లా సుందరరావు. కోశాధికారి: శ్రీ టి శేషగిరిరావు. సభ్యులు ప్రయుతులు మల్లి బ్రహ్మనరావు. తమ్మయ్య. పర్వేశ్వరరావు మాజీకార్యదర్శులు

నిజామాబాద్: జిల్లా నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం తెలంగాణా ఎన్.జి.ఓ. యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కె. అర్. అహమద్ అధ్యక్షతన ఇటీవల జరిగినది. నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: శ్రీ జి. హనుమంతరెడ్డి ఉపాధ్యక్షులు: శ్రీ సై. వెంకటేశ్వరరావు. శ్రీ వి. మల్లారెడ్డి. కార్యదర్శి: శ్రీ పి. సూర్యనారాయణ. సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎస్ హనుమంతరెడ్డి. శ్రీ కమలాకరరావు. కోశాధికారి: శ్రీ సై. మురళీధరరావు.

ఇచ్ఛాపురం సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

ఇచ్ఛాపురం, ఆగస్టు 25— స్థానిక సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు ఇటీవల జరిగాయి అధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ పాబురిద్దీన్ ఎ హెడ్, గౌరవ కార్యదర్శిగా శ్రీ లాడాల సుందరరావు కోశాధికారిగా శ్రీ పి కృష్ణమూర్తిరెడ్డి మరి అరుగురు డైరెక్టర్లు ఎన్నికగీనంగా ఎన్నికయారు.

సమావేశానికి శ్రీ ఆర్. నీలాద్రిరెడ్డి అధ్యక్షత వహించారు

మార్కెటింగు సొసైటీని స్థానికవినాతి నుంచి శ్రీ పాబురిద్దీన్ సాహెబ్ అధ్యక్షులుగా ఎన్నికయారు.

మేడూరు ఛానల్‌కు గండ్లు

మంతాడ, ఆగస్టు 25— బందరు కాలువ పరిధిలోకి వెళ్ళిన మేడూరు ఛానల్‌కు గండ్లు పడడంవల్ల పరిధిలోనుంచి ఆ ఛానల్ మూసివేశారు దీనితో పశుపైరులకు నీరు లేకుండా పోయింది

కలహాలు. ఎరువులేత దుబ్బుచేత సమయమవడంచేత నీరు చాలా అవసరం

అధికారులు వెంటనే కదలి గండ్లు పూడ్చింది పూర్తిగా నీటిని సరఫరా చేయవలెనని శ్రీ సుంకర సూర్యనారాయణ విజ్ఞప్తిచేశారు.

భారత్ హెవి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్,

యూనిట్: స్విచ్‌గీర్

(భారత ప్రభుత్వ సంస్థ)

రామచంద్రపురం :: హైదరాబాదు-32.

ప్రకటన

నెం. 20/ తేది 10.8.67.

ఉద్యోగం:	జీతం స్కేలు:
1) అక్కౌంటెంటు	రూ 270.15.435_యి.బి.20.575.
2) కాస్ట్ అక్కౌంటెంటు	రూ. 210.10.290.15.320_యి.బి.15.425

వయస్సు పై రెండు ఉద్యోగములకు 15.8.67 తదేదటికి 35 సంవత్సరములు.

జాబ్ రిక్వైర్‌మెంట్సు: (1) ఉద్యోగములకు: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వార్డర్డు అక్కౌంటెంట్సు ఆఫ్ ఇండియా లేదా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ & వర్క్సు అక్

క్రీడాభిరామం

జలంధర్ హాకీ శిక్షణ శిబిరానికి మదన్ లాల్ ఎన్నిక

బొంబాయి ఆగస్టు 25—వచ్చే అక్టోబరులో ఇంగ్లండులో జరగనున్న అంతర్జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలకు పాల్గొనడానికి, యూరప్ ఖండంలో పర్యటించడానికి 28 మంది ఆటగాండ్రను జలంధర్ శిబిరానికి రావలసిందిగా ఇండియన్ హాకీ ఫెడరేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. వారు సెప్టెంబరు ఒకటవ తేదీ నాటికి జలంధర్ చేరవలసివున్నది.

ఈ క్రింది ఆటగాండ్రను శిబిరానికి రావలసిందిగా కోరారు: సర్వీసెస్: ఎస్. లక్ష్మణ్ గోర్, ప్యారాసింగ్ (బ్యాక్), బల్బీర్‌సింగ్ (హాఫ్), ఎస్ పీటర్, బల్బీర్ సింగ్. బందు పాటిల్ (ఫార్వర్డ్స్)

రైల్వేస్: ముఖ్‌బెయిన్ సింగ్ (బ్యాక్), మోహిందర్‌లాల్, ప్రాంక్ (హాఫ్), జోగిందర్ సింగ్, బల్బీర్, హర్బీందర్ సింగ్, ఇందర్‌సింగ్, హామీద్ (ఫార్వర్డ్స్)

మద్రాసుకుచెందిన మనీర్ సాయిల్ (గోల్) కృష్ణమూర్తి (హాఫ్), పంజాబ్‌కు చెందిన పూల్కా (గోల్), వి కుమార్ (బ్యాక్), జగజిత్ సింగ్, హర్బీన్‌సింగ్ (హాఫ్), మదన మోహన్, బలదేవ్‌సింగ్, తర్లోచన్‌సింగ్ బల్బీర్‌సింగ్ (ఫార్వర్డ్స్)

బెంగాల్‌కు చెందిన గురుబక్స్‌సింగ్ (బ్యాక్), ఉస్మాఖాన్ (ఫార్వర్డ్)

మైసూరు నుంచి ఖాన్ మొహిద్దీన్ (ఫార్వర్డ్)ను హైదరాబాద్ నుంచి మదన్ లాల్ (హాఫ్)ను బొంబాయి నుంచి బోనిఫెర్నాండెజ్ (ఫార్వర్డ్)ను కూడా ఎన్నిక చేశారు

ఆసియా దేశాలకు సోకర్‌లో శిక్షణ కేంద్రం

కౌలాలంపూర్, ఆగస్టు 25—వచ్చే సంవత్సరం నుంచి ఆసియా దేశాలకు శిక్షణ పాఠశాలను ప్రారంభించి చదవడానికి ఆసియన్ ఫుట్‌బాల్ సమాఖ్య సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాఖ్య కార్యదర్శి తెలియజేశారు.

ఈ శిక్షణ పాఠశాల ఆసియా దేశంలో ఏర్పాటు చేయబడుతుందని, దానికి ప్రతి సభ్యదేశం ప్రతి సంవత్సరం నలుగురు ప్రతినిధులను సంవత్సరమునకు ఒకసారి పంపవచ్చునని సమాఖ్య కార్యవర్గం సమావేశం ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు

"ఇంగండ్ పర్యటనలో ఇండియా ఓటమికి గాయాలే కారణం"

పటౌడి నవాబ్ వివరణ

బొంబాయి, ఆగస్టు 25— విపరీతంగా గాయాలు తగలడమే మన ఓటమికి కారణమని ఇటీవల ఇంగ్లండ్‌లో పర్యటించిన ఇండియా క్రికెటు జట్టు కెప్టెన్ ఎటాడి నవాబ్ తెలియజేశారు ఇండియా జట్టు తమ పర్యటనను ముగించుకొని మొన్న ఉదయం ఇక్కడికి చేరింది.

కొంతకాలక్రితం విమానప్రయాణంలో దిగగానే శ్రీ పటౌడి విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం వెల్లడించారు

ఈ స్వల్పకాల పర్యటనలో తన జట్టులోని ఆటగాండ్రు ఎంతో అనుభవాన్ని గడించారని దాని ఫలితాలు వచ్చే సంవత్సరాలలో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

ఇంగండ్, తూర్పు ఆఫ్రికాలలో పర్యటించిన వారిలో ఎక్కువ భాగం ఈ సంవత్సరాంతంలో ఆస్ట్రేలియా పర్యటనలో పాల్గొనవచ్చు నని ఆయన అన్నారు.

ఈ సంవత్సరంలో ఇంగ్లండులో వాతావరణం కూడా అతిశీతలంగా భరించశక్యం కానంతగా వున్నదని. ఇంతటి శైత్యం ఇంగ్లండ్‌లో వేసవి కాలంలో అరుదుగానే వుంటుందని అన్నారు.

దానికితోడు బౌలర్స్ ఓపెనింగ్ ద్యాట్స్‌మన్ సరేయాయి గాయపడడం జట్టుకు ఎంతో లోటు తెచ్చిపెట్టినట్టు ఫీల్చిన్నారు.

వాడేకర్, బేడీ, ఇంజనీర్లు ఇదివరకటి కంటె రెట్టింపు అనుభవాన్ని నైపుణ్యాన్ని గ్రహించారని ఫీల్డింగ్ కూడా బాగా మెరుగుపడిందని పటౌడీ వివరించారు.

ఆర్థిక దృష్ట్యా చూస్తే ఈ పర్యటన సంతోషదాయకమని ఎనేజర్ కాంట్రాక్టర్ చెప్పారు. ఈ పర్యటనవల్ల తూర్పు ఆఫ్రికా పర్యటన నుంచి సంపాదించిన 1200 పౌండులతో సహా 9000 పౌండులు లాభించినట్టు అయన తెలియజేశారు.

జపాన్ ప్రజల క్రమశిక్షణ

శ్రీ మురార్జీ దేశాయ్ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 25— క్రమశిక్షణ, క్రమంలో ఎలా జీవించడం, చేపట్టవలసిన పద్ధతులు ఈ మూడింటిని గురించి భారతీయులు, జపాన్ ప్రజలనుంచి పాఠాలు నేర్చుకోవాలని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ చెప్పారు.

జపాన్ ప్రజల క్రమ శిక్షణ మిక్కిలి ప్రశంసనీయమైనదని అయన అన్నారు. ఎరిక భవనం కూడా మనం వారి నుంచి అలవరచుకొనాలని అన్నారు.

జపాన్‌లోని దుకాణంలో గాని లేదా పరిశ్రమలో గాని ఉద్యోగులు తాము చేసే ఎవిధపట్ల మిక్కిలి శ్రద్ధ వహిస్తుందనియస్తారని శ్రీ మురార్జీ చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో ఉధృతంగా వరదలు

నాలుగు నదుల పొంగు, ఆరుగురి మృతి, పంట చేలకు, పశుసంపదకు నష్టం

లక్నో, ఆగస్టు 25—

ఉత్తరప్రదేశ్‌లో గంగా, బారీగండక్, ఘాగ్రా, యమునా నదుల వరదలవల్ల కడచిన మూడు రోజులలో 14 వందల గ్రామాలు జలమయమైనాయి. ఇప్పటివరకు అందిన వార్తల ప్రకారం ఆరుగురు చనిపోయారు, వందలకొలది పశువులు మరణించాయి.

ఉత్తరప్రదేశ్‌లో ప్రధాన నదులన్నీ వరదనీరు పొంగుకొని పొంగడంవల్ల 14 వందల ఇండ్లు గుడిసెలు పూర్తిగానూ, వేల ఇండ్లు పాక్షికంగానూ కూలిపోయాయి.

వేడ్యం చేసిన దాదాపు ఐదు లక్షల ఎకరాలమేర రెండునుంచినాల్గు అడుగులవీటిలో మునిగిపోయింది. పంటలకు కలిగిన నష్టం అపారమని తలచ బడుతున్నది.

బారిగండక్, ఘాగ్రా, గంగా, యమునా నదుల నీటిమట్టం ప్రమాద స్థాయిని దాటింది గోమతి, రాప్తి నదుల నీటిమట్టం సాధారణ పరిస్థితిలోనే ఉన్నది. బారీగండక్ గట్లకు ఎడమనుబొలి వద్ద గండ్లుపడినవి. వరదనీరు ఇరువది గ్రామాలో ప్రవేశించింది చెరకు, వరి, జొన్న కందుల పంటలకు నష్టం కలిగినది ప్రస్తుత అంచనాల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే లైన్ల రక్షణకు దాదాపు పదులను అప్పటికే ఉంటుంది. ఇంకా రైల్వేలైనుకు ప్రమాదం తప్పిపోలేదు. గండక్‌నది నీటిమట్టం పెరుగుతున్నందున మరోపోట నది గట్లకు గండ్లు పడితే ఐదువందల గ్రామాలకు నష్టం కలుగవచ్చు.

బారాబాంకి జిల్లాలో ఘాగ్రానది వరదలు పంటలకు, ఇండ్లకు నష్టాన్ని కలిగిస్తున్నవి దాదాపు 67 గ్రామాలు ఘాగ్రానది వరద నీటితో చుట్టుముట్టబడినది. ఈ గ్రామాలు జనాభా 27 6.3 నది నీటిమట్టం 347.60 అడుగులకు దాటింది.

వరదలవల్ల నష్టపడుతున్న జిల్లాలు. అలహాబాద్, ఉన్నావ్, కాన్పూర్ యెట్వా, మథుర, బులంద్‌షహర్, బారాబాంకి, ఇటియా, దేవోర్తా గొరఖ్‌పూర్, నైనిటాల్.

"ధరల తగ్గింపుకు 1968 మార్చి వరకు గడువుఇవ్వండి"

కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులకు శ్రీ మురార్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 25— అదనపు కరవు భత్యంక్రింద నగదు చెల్లించాలని అడగడం సహేతుకమైనదే. కాని ధరలు తగ్గించడానికి కృతనిశ్చయంతో ప్రయత్నించడానికి 1968 మార్చి వెలవరకు తనకు గడువు నివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ నాయకులకు ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న సమావేశంలో ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెందిన నలుగురు నాయకులు శ్రీ ఎన్. ఎమ్ జోషీ, శ్రీ పీటర్ ఆల్వారిస్, శ్రీ ప్రయాగస్తా, శ్రీ జ్ఞానయ్యలతో శ్రీ దేశాయ్ నిన్న గంట పేపు చర్చలు జరిపారు.

నిన్నటి చర్చలు అసంపూర్తిగా ముగిసినందున నేడు కూడా తిరిగి చర్చలు కొనసాగుతాయి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. ఎం జోషీ కూడా నేటి చర్చలలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

జపాన్ పర్యటనానుభవాలు: కాంగ్రెసు ఎం. పి.ల సమావేశంలో మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25— చైనా రాజ్యవిస్తరణ కాంక్ష రష్యా ఆసియన్ దేశాలు బలపడ్డం గురించి ఇండియా, జపాన్ దేశాలు అంగీకరించినట్టు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ కాంగ్రెసు ఎం. పి. లకు చెప్పినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఢిల్లీలో వున్న పార్టీ సభ్యులకు తన జపాన్ పర్యటనానుభవాలను వివరిస్తూ, చైనాకు వ్యతిరేకంగా ఒక బ్లాకు ఏర్పాటుకు గాని లేదా రక్షణ ఒడంబడిక చేసుకొనే విషయంగాని చర్చకు రాలేదని శ్రీ మురార్జీ చెప్పారు. అయితే ఆర్థిక రాజకీయ రంగాలలో ఆసియా దేశాల మధ్య పరస్పర అవగాహన అవశ్యకత ఎంతైనా వున్నదనీ జపాన్ నాయకులు అంగీకరించినట్టు ఉపప్రధాని తెలిపారు.

చైనానుంచి దాడి రాగల ప్రమాదమున్నదన్న ఇండియా అభిప్రాయాలతో జపాన్ ఏకీభవిస్తున్నట్టు కానవచ్చినదని అయన చెప్పారు.

నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వదారులు

జైలుశిక్షను హెచ్చించడానికి వీలుగా చట్టాన్ని సవరించే సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 25— నిత్యావసర వస్తువులను అక్రమంగా నిలవచేసే వారు భవిష్యత్తులో ప్రస్తుత మున్నటు మూడు సంవత్సరాలకు గాకుండా అయిదు సంవత్సరాల జైలుశిక్షను అనుభవించవలసివుంటుంది ఈ మేరకు నిత్యావసర వస్తువుల చట్టాన్ని సవరణచేయ సంకల్పించారు.

పార్లమెంటు శీతాకాల సమావేశంలో ఈ సవరణ చేయబడగలదని తెలుస్తున్నది. అక్రమ నిల్వదారులపై కఠినమైన చర్యలు గైకొనడానికి ప్రభుత్వానికి అదనపు అధికారాలను సంక్రమింపజేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ప్రభుత్వ ఉద్యోగుల కేంద్రసంఘం

అధ్యక్షుడుగా శ్రీ రసూల్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 25— ప్రభుత్వ ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ కె. రసూల్, కార్యదర్శిగా శ్రీ ఎస్ ఎ. హకీం ఎన్నికైనారు.

కడలో ఇటీవల జరిగిన ఈ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో పై ఎన్నికలు జరిగాయి.

కాకినాడకు చెందిన శ్రీ శ్రీరాములు సమావేశానికి అధ్యక్షత వహించారు.

28 గురు సభ్యులు గల కార్యవర్గం ఎన్నికైనది. ప్రతి జిల్లా నుంచి ఒక ప్రతినిధి ఈ కార్యవర్గానికి ఎన్నికైనారు.

బెల్లంపలి కాలరీస్ కార్మికుల ఔదార్యం

ప్రధాని జ్ఞాపకార్థి 8 వేల రూపాయల విరాళం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25— మీహారీ జ్ఞాపకార్థి ఎంపీనిమిత్తం ఎనిమిది వేల రూపాయల విరాళాను బెల్లంపల్లి కాలరీస్ వారుల సంఘంవారు పంపించారు.

ఈ మొత్తాన్ని ప్రధాని జ్ఞాపకార్థి సమర్పించారు.

పేదవారికి, అవసరము వున్నవారికి ఎంచిపెట్టే నిమిత్తం వస్త్రాలను ప్రధాని జ్ఞాపకార్థికి పంపించారు

ఢిల్లీలో హరికథా కాలక్షేపం

న్యూఢిల్లీ ఆగస్టు 25 —ప్రఖ్యాత హరికథా భాగవతార్ శ్రీ కోట వచ్చిదానందశాస్త్రి ఇటీవల ఆరు రోజులపాటు ఇక్కడి హరికథా కాలక్షేపంచేశారు. ఢిల్లీ ఆంధ్ర సంఘం ఈ కార్యక్రమాలను నిర్వహించినది. శ్రీ మహేంద్రవాడ కామేశ్వరరావు మరియు శ్రీ రాపిగోపాలకృష్ణయ్య మృదంగం నిర్వహించారు. ఆంధ్రసంఘం కార్యదర్శి శ్రీ శ్రీపతి శ్రీనివాసరావు శ్రీ శాస్త్రి బృందాన్ని అభినందించారు.

కాజీపేటలో ఆరోగ్య కేంద్రం

ఆరుపడకలతో దక్షిణ మధ్యరైల్వేచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 — రైల్వే ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు నేర్పరిచే నిమిత్తంకింద ఆరు పడకలతో ఆరోగ్య కేంద్రాన్ని కాజీపేటలో 17వ తేదీన దక్షిణ మధ్యరైల్వే ప్రారంభించింది.

ఈ కేంద్రంలో కుటుంబ నియంత్రణ సలహా విభాగం కూడా వుంది. దస్తూరహా అవరేషన్‌ల గది, కండ్లకలక గది, ప్రసూతి గది, లేబొరేటరీ గాయాలకు కట్లకట్టే గది, మందుల బట్వాడా గది వుండటంతో స్త్రీలకు వేరు వేరుగా, వుంటే ఈ ఆరోగ్య కేంద్రానికి రైల్వే చీఫ్ మెడికల్ ఆఫీసర్ సతీమణి మరియు మినన ప్రారంభోత్సవం చేశారు. ఆ రోజునే చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు పి. ఎ. మినన అక్కడి కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ప్రారంభించారు ఈ శిబిరం రెండు రోజులపాటు సాగింది

హైదరాబాద్, ఆగస్టు 25— నిజామాబాద్ జిల్లా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ హబీబుద్దీన్ ఖాన్. వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ భూషణరావు తోడ్పడం పలితంగా ఇక్కడ డైరెక్టర్ కార్యాలయం ముందు ప్రారంభించిన తమ నిరశన దీక్షను విరమించారు.

నిన్న జరిగిన సంయుక్త సమావేశంలో నిజామాబాద్ ఆరోగ్యశాఖ సిబ్బంది కోర్కెలను అన్నింటిని డైరెక్టర్ పరిష్కరించారు.

"వాన చినుకులు" కావ్యావిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25— విశ్వకవి రవీంద్ర కవీంద్రుని "పలికే"అను కావ్యానికి శ్రీ గోపాలరెడ్డి చేసిన "వానచినుకులు" స్వేచ్ఛానువాద కావ్యాన్ని కానసమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న సాయంత్రం ఆవిష్కరించారు.

శ్రీ గోపాలరెడ్డి ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని చేసిన అభినందన సభతో ఈ కావ్యావిష్కరణ జరిగింది.

కాకినాడ నుంచి హైదరాబాద్‌కు చేపల రవాణా ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 25— సముద్రంలో పట్టిన చేపలను కాకినాడనుంచి హైదరాబాద్‌కు రవాణాచేసే ఒక రిఫ్రిజిరేటెడ్ వ్యాన్‌కు మంత్రి శ్రీ తోట రామస్వామి 24వ తేదీ సాయంత్రం మత్స్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ప్రారంభోత్సవం చేశారు.

9 49 000 రూపాయల వ్యయంతో హంగరి నుంచి దిగుమతి చేసుకున్న నాలుగు వ్యాన్‌లలోను ఇవాళటి

మొదట్లో కాకినాడ నుంచి వారానికొక సారి చేపల రవాణా జరుగుతుంది తర్వాత వారానికి రెండుసార్లు జరుగుతుంది.

ఈ వ్యాన్‌లో 1475 కిలోల బరువుగల చేపలను తీసుకొనివెళ్ళవచ్చు.

ఈ ప్రారంభోత్సవానికి మత్స్యశాఖ, పశు సంవర్ధకశాఖ వ్యవసాయశాఖ అధికారులు హాజరయినారు.

విజయవంతముగా నడుచుచున్న

2 వ వారం

జగపతి పిక్చర్స్‌వారి



అంతస్థులు

దర్శకత్వం: వి. మధుసూదనరావు, నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్, బి.యస్.సి

వాణీ రిలీజు

5¾ శాతం రాష్ట్రప్రభుత్వాల ఋణాలు 1979

రాష్ట్రం	మొత్తం (కోట్ల రూపాయలలో)	జారీవిలువ శాతం
1. ఆంధ్రప్రదేశ్	10.00	97.00
2. అస్సాం	2.50	97.00
3. బీహార్	5 00	97.00
4. గుజరాత్	10 00	99.00
5. హర్యానా	2.75	97 00
6. కేరళ	4.50	97 00
7. మధ్యప్రదేశ్	5 50	97.00
8. మద్రాసు	17.00	98.00
9 మహారాష్ట్ర	20.00	99.00
10. మైసూరు	6.50	97.00
11. ఒరిస్సా	4.00	97.00
12. పంజాబ్	3.00	97.00
13. రాజస్థాన్	4.00	97.00
14. ఉత్తరప్రదేశ్	12.00	98.00
15. పశ్చిమ బెంగాల్	8.00	98.10

ఈ అన్ని ఋణాలకు విరాళాలను స్వీకరించుట 1967 సెప్టెంబర్ ఒకటవ తేదీ శుక్రవారంనాడు ప్రారంభమగును. 1967 డిసెంబర్ 9 వ తేదీ శనివారంనాడు కాని జారీ విలువ మొత్తానికి సరిపడినన్ని విరాళాలు అందితే అంతకు ముందుగానే విరాళాల స్వీకరణను ఆపుచేసెదరు. ఇందు నోటిపై చేసిన మొత్తాలకంటె పదిశాతం ఎక్కువ మేరకు విరాళాలను స్వీకరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు గలదు.

ఈ ఋణాలను 12 ఏళ్ళ తర్వాత 1979 సెప్టెంబర్ ఒకటవ తేదీన చెల్లించెదరు. ప్రతి సంవత్సరం పన్నెండవ అర్ధ సంవత్సరాని కొకసారి మార్చి ఒకటవ తేదీన, సెప్టెంబర్ ఒకటవ తేదీన చెల్లిస్తారు.

పై అన్ని ఋణాలకు విరాళాలు నగదు రూపేణాకాని చెక్కు రూపేణాకాని చెల్లించవచ్చును.

ఈ క్రింద ఋణాలయొక్క నిష్కారిపత్రాలు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల కొత్త ఋణాలలోకి మార్చుకోవడానికి అంగీకరించెదరు.

కన్వర్షన్ నిమిత్తం అన్నగింపబడిన ఋణం పేరు	జారీ చేయదగు కొత్తఋణం పేరు
1. 4 శాతం ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ఋణం. 1967	5¾ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1979
2. 4 శాతం బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1967	5¾ శాతం బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1979
3. 4 శాతం మధ్యప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ మధ్యప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1979
4. 4 శాతం మద్రాసు ఋణం. 1967	5¾ శాతం మద్రాసు ఋణం. 1979
5. 4 శాతం బొంబాయి రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967/ 4 శాతం బొంబాయి రాష్ట్ర అభివృద్ధి ఋణం (సెకండ్ సీరీస్). 1967	5¾ శాతం మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1979
6. 4 శాతం మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1967	5¾ శాతం మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1979
7. 4 శాతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిఋణం. 1967	5¾ శాతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం. 1979
8. 4 శాతం పశ్చిమ బెంగాల్ ఋణం. 1967	5¾ శాతం పశ్చిమ బెంగాల్ ఋణం. 1979

కన్వర్షన్ నిమిత్తం అంగీకరించిన పెష్కారిటీలపైనవచ్చు వడ్డీని 1967 ఆగస్టు 31వ తేదీవరకు (ఈ తేదీ కలుపుకొని) చెల్లించెదరు.

బెంగుళూరు, బొంబాయి (పోర్టు మరియు వైఖల్లా) కలకత్తా, కాన్పూర్, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీలలోని రిజర్వ్‌బ్యాంకి ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, పాట్నాలోని స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంకి ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలోను పై అన్ని ఋణాలకు దరఖాస్తులను స్వీకరించెదరు.

ఆయా రాష్ట్రాలలోని మిగిలిన ప్రదేశాలలో ఈ క్రింది చోట్ల దరఖాస్తులు స్వీకరించబడును:

1. ప్రభుత్వ ట్రెజరీ పనులను నిర్వహించే స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా సబ్సిడియరీ బ్యాంకుల బ్రాంచీలలోను.

2. ప్రభుత్వ ట్రెజరీ పనులను నిర్వహించే తన సబ్సిడియరీ బ్యాంకులు లేనిచోట్ల, స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను.

3. పైన పేర్కొన్న బ్రాంచీలు లేనిచోట్ల ట్రజరీలు, సబ్‌ట్రజరీల (అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మినహాయించి) లోను.

హర్యానా, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలకోసం దరఖాస్తులను చండీగఢ్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలో కూడా స్వీకరించెదరు.

ఈ "రిసీవింగ్ ఆఫీసు" నుంచైనా నోటిఫికేషన్లు, దరఖాస్తుపాఠాల ప్రతులను పొందవచ్చును.

బెంగుళూరు, బొంబాయి (పోర్టు మరియు వైఖల్లా) కలకత్తా, కాన్పూర్, మద్రాసు, నాగపూరు మరియు న్యూఢిల్లీలలోని రిజర్వ్‌బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దరఖాస్తులు పెట్టుకున్న దరఖాస్తుదారులకు, వారు దరఖాస్తు పెట్టుకున్న ఋణాల మొత్తాలమీద సమానంగా పంపిణీ అయితే వారికి వారు చెల్లించిన ధనాన్ని ఇతర రాష్ట్రప్రభుత్వాల ఋణాలకు (ప్రకటించిన మొత్తాలు పనూలుకాని రాష్ట్రాల ఋణాలను) మార్పు చేసుకొనేందుకు వారి అనుమతి పైన విలువ కల్పించబడును. ఈ సౌకర్యాన్ని వినియోగించుకొనడానికి దరఖాస్తుదారులు "పెచ్చల్ ఆఫర్ పాత్రాలు"ను పూర్తి చేయవలసి యుండును. పైన పేర్కొన్న రిజర్వ్ బ్యాంకి ఆఫ్ ఇండియా ఆఫీసులలో "స్పెచ్చల్ ఆఫర్ పారం"లు దొరుకును. తమ దరఖాస్తులతో ఈ పారాలను దరఖాస్తుదారులు జతపరచవలెను.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2
Editor: Narla Venkateswara Rao

గాంధిజీ విచారణపై డాక్యుమెంటరీ చిత్రం

విదేశాలలో ప్రదర్శనకు అమోదం

బరోడా, ఆగస్టు 25—1922లో అహమదాబాద్‌లో మహాత్మాగాంధి విధింపబడిన సంఘటనకు సంబంధించి గుజరాత్ ప్రభుత్వం తీసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని దేశాలలో భారత దౌత్య కార్యాలయాల ద్వారా ప్రదర్శించడానికి విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అనుమతించారు.

"నూరు నిముషాలు" అను పేరుగల ఈ డాక్యుమెంటరీ విదేశాలలో ప్రదర్శనకు అర్హమైనదిగా కేంద్ర ప్రభుత్వం అమోదించింది గుజరాత్ ప్రభుత్వపు ఉత్తరి డాక్యుమెంటరీ చిత్రాన్ని గుజరాత్ పెట్రోల్ శుద్ధి కర్మాగారం పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కారాడ్ సెహగల్ నిర్మించారు. ఈ చిత్రానికి స్క్రిప్టు అయనే వ్రాశారు. దీనికి దర్శకత్వం వహించింది కూడా అయనే

వ్యవసాయయంత్ర పరికరాల పరిశ్రమ

ఇండోనీసియాలో స్థాపనకు భారత పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

జకర్తా ఆగస్టు 25— ఇండోనీసియాలో వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలను ఇండోనీసియన్లతో కలసి ప్రారంభించడానికి భారతీయ పారిశ్రామిక వేత్తలను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

ఈ సమాచారాన్ని ఇక్కడి భారతవాయు దూత కె ఎం కురుం విశ్వే తెలిపారు.

వ్యవసాయానికి సంబంధించిన యంత్ర సామగ్రి ముఖ్యంగా పీడుతోడే పంపుల ఉత్పత్తిలో భారత దేశం గమనార్హమైన అభివృద్ధిని సాధించినదని ఇండోనీసియా వ్యవసాయమంత్రి మేజర్ జనరల్ జుల్కి ప్రోకు ఆయన తెలిపారు.

ప్రక్కలంక-పోలవరం రోడ్డు

మరమ్మత్తులు చేయించాలని మంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 — పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రక్కలంక నుంచి పోలవరం వరకు ఆర్. టి. సి. బస్సులు ఉపయోగిస్తున్న రోడ్డు గోతులతో పయాణానికి యోగ్యంగా లేకుండా వున్నదని అ జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి సూర్యనారాయణమూర్తి రహదారుల శాఖ మంత్రి శ్రీ నరసింగరావుకు ఒక విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

ఈ రోడ్డుకు తక్షణం మరమ్మత్తులు చేయించాలని అయన కోరారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 25—

వెండి 1 కిలోగ్రాము	382.00
" 10 గ్రాములు	3.85

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	430.00
పాలకొల్లులో	410.00
అమలాపురంలో	400.00

ధాన్యం

అప్పుడు	81.13
నెంబర్లు	87.13

బియ్యం

అప్పుడు	68.50
నెంబర్లు	78.02

అపరాలు

కందులు	128.00
మినుములు	180.00
పెసలు (కొత్తవి)	114.00
శనగలు	172.00
వేరుశనక్కాయ	113.04
వేరుశనగ పప్పు	171.25
వేరుశనగ నూనె	312.80

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు ఆగస్టు 25—

(శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ నెం. 43989)

[ధరలు 100 కె. జి. లకు]

బియ్యం	225.00	250.00
కందులు	130.00	135.00
ఎర్ర కందులు తిన్నవి	125.00	128.00
పెసలు	117.00	119.00
మినుములు	180.00	200.00
శనగలు	180.00	185.00
ఉలవలు	72.00	78.00
తత్తిగింజలు	59.00	60.00
నువ్వులనూనె	30.00	—
పెద్ద కందిపప్పు	182.00	185.00
చిన్న కందిపప్పు	170.00	175.00
శెనగపప్పు	270.00	272.00
పెసరపప్పు	170.00	176.00
పిరి శెనగపప్పు	200.00	215.00
ఇలాతికాయ	75.00	80.00
ధనియాలు	115.00	125.00
శనగపప్పు	210.00	215.00
బెల్లం	185 00	195.00
మిర్చి	150.00	215.00
ఎండుమిర్చి	250.00	400.00
ఉల్లిగడ్డలు	23.00	26.00
గోధుమలు	145.00	150.00
కుసుమలు	90.00	95.00
నువ్వులు [తెల్లవి]	180.00	200.00
ఎర్ర గోధుమలు	—	—
మక్క గోధుమలు	—	—
ఇలాతి పలుకులు చిన్నవి	110.00	123.00
ఇలాతి పలుకులు పెద్దవి	190.00	200.00
అముదాలు	120.00	125.00
తైదులు	69.00	70.00

ఇండో-నిప్పన్ బాల్‌బేరింగ్ పరిశ్రమ

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ స్వీకరించే సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 25—ఇండో-నిప్పన్ బాల్‌బేరింగ్ పరిశ్రమను తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ సూత్రప్రాయంగా అంగీకరించినదని అధికారిక్యా తెలుస్తున్నది.

ఈ విషయంలో లాంఛనప్రాయమైన ప్రభుత్వం అనుమతికోసం పంపిస్తున్నామని. ఈ మధ్యనే లభించిన వెంటనే జపాన్ నుంచి ఋణం కూడా లభించగలదని తెలుస్తున్నది.

ఐదు కోట్ల మంది ప్రేంచి వారు తెలివితక్కువ వారు కారు!